


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 21-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 87 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఏపీ హాట్‌స్పాట్‌గా

# టీసీఎల్ యూనిట్

- చైనాకు చెందిన యూనిట్‌కు చంద్రబాబు శంకుస్థాపన
- రూ.2 వేల కోట్ల పెట్టుబడి .. 8 వేల మందికి ఉద్యోగాలు
- దేశంలోనే ఇది మరో మైలురాయిగా నిలువనుంది
- ఐటీ మంత్రి లోకేష్ హర్షం



తిరుపతి: తిరుపతిలో టీసీఎల్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. టీసీఎల్ చైర్మన్ లీ డాంగ్‌షెంగ్‌తో కలిసి చంద్రబాబు భూమిపూజ నిర్వహించారు. ప్రపంచంలోనే అతిపెద్ద టీవీ ప్యానల్స్ ఉత్పత్తి సంస్థల్లో చైనాకు చెందిన టీసీఎల్ ఒకటి. తిరుపతిలోని ఎలక్ట్రానిక్స్ క్లస్టర్‌లో 158 ఎకరాల్లో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. చైనా తరువాయి 2లో..

### అధికారంలోకి వచ్చిన 2 రోజుల్లోనే

# రుణమాఫీ చేశాం

**ఎన్నికల ప్రధాన హామీని నెరవేర్చాం**

**కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ స్పందన**



దిల్లీ: మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది గంటల్లోనే రైతు రుణమాఫీ ప్రకటించి ఎన్నికల ప్రధాన హామీని నెరవేర్చినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాజాగా రాజస్థాన్‌లోని అశోక్ గహ్లోత్ ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించింది. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ స్పందించారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీని కేవలం రెండు రోజుల్లోనే నెరవేర్చామంటూ ట్విటర్ వేదికగా ఆనందాన్ని పంచుకున్నారు.

రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు రైతుల రుణాలను మాఫీ చేశాయి. ఇందుకోసం మేం 10 రోజులు అడిగాం. కానీ రెండు రోజుల్లోనే చేశాం అని రాహుల్ ట్వీట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల తరువాయి 2లో..



### ఎల్లో కుల మీడియా దాచింనత మాత్రాన

# నిజాలు దాగవు

**లోకేష్ సవాళ్లకు నవ్వొస్తోంది**

**వైఎస్సార్ సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి**

ఢిల్లీ: ప్రతిపక్ష నాయకుడు ఎండ, వానా తేడా లేకుండా ప్రజల మధ్య పాదయాత్ర చేస్తుంటే కనిపించడం లేదా? చిట్టీ అంటూ లోకేష్‌ను విజయసాయి వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఎల్లో కుల మీడియా దాచిపెట్టినంత మాత్రాన నిజాలు ప్రజలకు తెలియకుండా ఉంటాయనుకుంటే పొరబాటే అని అన్నారు.

దొడ్డిదారిన మంత్రి పదవి చేపట్టిన నారా లోకేశ్ రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలెన్నో, ఐటీ కంపెనీలెన్నో ఆరు నెలలు ఆగితే లెక్కతేలుస్తామని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తరువాయి 2లో..

## సోమవారం మినహా బ్యాంకులకు 5 రోజులు సెలవులు



దిల్లీ: దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ కార్యకలాపాలు శుక్రవారం నుంచి ఐదు రోజుల పాటు నిలిచిపోనున్నాయి. వరుస సెలవులు, సమ్మెలతో బ్యాంకులు మూతబడనున్నాయి. అఖిల భారత బ్యాంకు అధికారుల సంఘం డిసెంబరు తరువాయి 2లో..

# ప్రజలతో మమేకమై వారి సమస్యలు పరిష్కరిస్తా

- 326వ రోజు కొనసాగిన ప్రజాసంకల్పయాత్ర
- జననేత పాదయాత్రలో ప్రజల వినతులు, విజ్ఞప్తులు



శ్రీకాకుళం: ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని.. వారిలో భరోసా నింపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర శ్రీకాకుళం జిల్లాలో దిగ్విజయంగా కొనసాగుతోంది. జననేత 326వ రోజు పాదయాత్రను గురువారం ఉదయం దుర్గమ్మ పేట శివారు నుంచి ప్రారంభించారు. అక్కడి నుంచి లక్ష్మీపురం క్రాస్, సవరపేట క్రాస్, శివరాంపురం క్రాస్, సంతబొమ్మాళి, బోరభద్ర క్రాస్, జగన్నాథపురం క్రాస్, వడ్డి తాండ్ర మీదుగా దండుగోపాలపురం వరకు నేటి ప్రజాసంకల్పయాత్ర కొనసాగనుంది.

అడుగు ముందుకు పడనీయని అభిమానం, కాలు కదపనీయని అనురాగం. దారి పొడవునా మంగళహారతులు. ప్రజా సమస్యలపై వినతులు, విజ్ఞప్తులతో జననేత పాదయాత్ర గురువారం ప్రారంభమైంది. నైట్‌క్యాంప్ వద్ద రాజన్న తరువాయి 2లో..




## అన్ని యూనివర్శిటీల్లో వీసీల నియామకాలు చేపట్టాలి

**డీఎస్సీ నిర్వహణపై గంటా సమీక్ష**

అమరావతి: రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీల్లో వీసీల నియామకాలు త్వరితగతిన చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల మినిమం టైమ్ స్కేల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ, డీఎస్సీ నిర్వహణపై విద్యాశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఒంగోలులో యూనివర్సిటీ పనుల్ని వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. అలాగే వర్సిటీల్లో సంస్కరణల అమలు అంశాలపైనా పలు సూచనలు చేశారు.

# అసత్య ప్రచారం తగదు

- పోలవరంపై కేంద్రమే సంతృప్తి వ్యక్తంచేసింది
- సీబీఐపీ అవార్డు కూడా లభించింది
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని



విజయవాడ: పోలవరం ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయంటూ కేంద్ర మంత్రులు ఎక్కడా అనలేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రాజెక్టులో జరుగుతున్న పనులపై కేంద్ర ప్రభుత్వమే సంతృప్తి వ్యక్తం చేసిందని ఆయన అన్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనులు నిర్వహిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి వక్రీకరించి ఆరోపణలు చేస్తున్నారని తరువాయి 2లో..



# నింజాస్ అకాడమీ క్రీడాకారులకు పతకాలు



నర్సీపట్నంః ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన కరాటే టోర్నమెంట్ పోటీల్లో నర్సీపట్నం నింజాస్ అకాడమీ క్రీడాకారులు పతకాలు సాధించారు. దీంతో గురువారం నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నర్సీపట్నం అగ్నిమాపక శాఖ ఉద్యోగి లంక పరమేష్, వేదిక రెసిడెన్సీ ప్రొఫెటర్ వుడా రాము అభినందించారు. వీరితో పాటు చీఫ్ కోచ్ కె .అబ్బు, కరాటే కోచ్ చిన్నను ప్రశంసించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ,అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 23న పిహెచ్‌సి ప్రారంభానికి ఏర్పాట్లు

రోలుగుంటః ఈ నెల 23న రోలుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో ఉన్న ఆరోగ్య కేంద్ర భవనం దెబ్బతినడంతో అన్ని సదుపాయాలతో కొత్త భవనం నిర్మించేందుకు 2016లో రూ.1.18 కోట్లు ఎన్ఆర్‌హెచ్ఎం నిధులు మంజూరయ్యాయి. నిర్మాణం పూర్తయి కొన్ని నెలలైనా ప్రారంభోత్సవానికి నాయకులు జాప్యం చేస్తూ వచ్చారు. ఎట్టకేలకు పాలకులు, అధికారులు స్పందించి భవనం ప్రారంభానికి పూనుకున్నారు. ఈ మేరకు 23న ప్రారంభించడంతో రోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా మరిడిమాంబ పండుగ

రావికమతంః మండలంలోని గుడ్డిపలో మరిడిమాంబ పండగను భక్తులు భక్తి శ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ పండగను ప్రతీ మూడేళ్లకోసారి జరుపుకుంటారు. గ్రామంలోని పూర్వీకుల నుంచి ఆ ఆనవాయితీ కొనసాగిస్తూ వస్తున్నారు. గతంలో అమ్మవారికి చిన్నపాటి గుడి ఉండేది. మూడేళ్ల క్రితం గ్రామస్థుల విరాళం ద్వారా నూతనంగా ఆలయాన్ని నిర్మించారు. పండుగ సందర్భంగా ఆలయానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. ఆలయం ముందర చలువరాతి పందిళ్లు వేశారు. తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పండుగ నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు.

## పాడైన పంటల పరిశీలన

నాతవరంః పెథాయ్ కారణంగా కురిసిన వర్షాలకు పాడైన పంటలు పరిశీలనకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఇతర మండలాల నుంచి 40 మంది సిబ్బందిని నియమించినట్లు మండల ఏఒ చిరంజీవి తెలిపారు. మండలంలో వరి పంట పూర్తిగా నాశనమైందన్నారు. తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంట నష్టం లెక్కించేందుకు ప్రత్యేకంగా నియమించిన సిబ్బంది ఇచ్చిన నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగిఉండాలి

కోటవురట్లః రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. కైలాసపట్నం, మర్రిచెట్టు ప్రాంతంలో వాహనచోదకులకు పోలీసులు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆటోల్లో పరిమితికి తగ్గట్టుగా ప్రయాణికులను ఎక్కించుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ధనరాజ్, పోలీసులు ఉన్నారు.

# కొత్తపాలెంలో తాగునీటి కష్టాలు

కొయ్యూరుః రహదారి నిర్మాణంలో భాగంగా కల్వర్టు నిర్మాణం చేపడుతుండగా తాగునీటి పథకం పైపులైన్ ధ్వంసమైంది. దీంతో వెలగలపాలెం పంచాయతీ శివారు కొత్తపాలెం వాసులు తీవ్ర తాగునీటి ఎద్దడికి గురవుతున్నారు. కొత్తపాలెం గ్రామానికి తాగునీటి అవసరాలు తీర్చేందుకు వెలగలపాలెం గ్రామానికి తాగునీరు సరఫరా చేసే గ్రావిటీ స్కీం నుంచి అదనంగా పైపులైన్ వేసి గ్రామానికి తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

ఇటీవల కొత్తపాలెం గ్రామానికి రహదారి నిర్మించి గ్రామానికి సమీపంలో కొండవాసు ప్రవాహం నీరు వెళ్లేందుకు వీలుగా వైపు కల్వర్టు నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఇందుకు ఎక్స్‌కవేటర్‌తో కల్వర్టు నిర్మాణానికి తవ్వకాలు జరుపగా తాగునీరు సరఫరా అయ్యే పైపులైన్ ధ్వంసమైంది. దీంతో పైపులైన్ సరి చేసి మట్టి కప్పారు. తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షం కారణంగా కల్వర్టు వద్ద వేసిన మట్టి కరిగి కొట్టుకుపోగా పైపులైన్ దెబ్బతింది.

దీంతో సరఫరా జరిగే నీరు గ్రామానికి వెళ్లకుండా గ్రామ శివార్లకే పరిమితమైంది. దీంతో తాగునీటి అవసరాలకు గ్రామస్థులంతా శివారుకు వచ్చి నీటిని పట్టుకుంటున్నారు. అందువల్ల తక్షణమే పైపులైన్ మరమ్మత్తులతో పాటు కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఎగ్జామ్ కౌంట్‌డౌన్ స్టార్ట్ పేపర్ విడుదల



నర్సీపట్నంః నర్సీపట్నం శ్రీవిద్య హరిప్రసాద్ కళాశాలలోని ప్రిన్సిపాల్ ఎస్.రామజోగారావు ఆధ్వర్యంలో గురువారం కళాశాలలోని విద్యార్థులకు 'ఎగ్జామ్ కౌంట్ డౌన్ స్టార్ట్' అనే పేరుతో ఒక పేపర్‌ను అందజేశారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల లోని ప్రతీ విద్యార్థి ప్రతిభావంతులై కళాశాలకు మంచి గుర్తింపు తీసుకొని వచ్చి, ప్రతీ విద్యార్థి తమ ముందు ఉన్న లక్ష్యాన్ని సాధించా లన్నారు. చదువులోని వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, విద్యార్థులు తేలికగా చదువుకోవడానికి వీలుగా ఉండే బుల్లెట్‌బేబి అనే బుక్‌ని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.రమణ, ఉమామహేష్, నూకరాజు, సందీప్, శివప్రసాద్ తదితర్లు పాల్గొన్నారు.

# రుణాల మంజూరు వేగవంతం చేయండి: బ్యాంకర్లతో కలక్టర్



విజయనగరం: వ్యవసాయ, అనుబంధ శాఖల రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి రుణాలు మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు. గురువారం కలక్టరేట్‌లో జరిగిన డిసిసి, డిఎల్ఆర్‌సి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు వివిధ రకాల రుణాలను గ్రౌండ్ చేయ్యడంలో చొరవ చూపాలని ఆదేవించారు. బ్యాంకు సిబ్బంది లేనిచోట వేరే సిబ్బందిని విప్యూటేషన్‌పై పంపించి రుణాలు గ్రౌండ్ చేయాలని వెంటనే ఆన్‌లైన్లలో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈనెల 28వ తేదీన జరగనున్న మెగా గ్రౌండింగ్ మేళాలో అత్యధిక సంఖ్యలో రుణాలు మంజూరు చేసి లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ జరగాలని అభిలాషించారు. పాడి పశువులకు మంచి ఆదరణ ఉందని ఆ యూనిట్లును శత శాతం గ్రౌండ్ చేయాలన్నారు. 2018-19లో వార్షిక రుణ ప్రణాళికలో వివిధ పథకాలకు స్వల్పకాలిక రుణాల కింద 1290 కోట్లు రూపాయలు లక్ష్యంగా కాగా 1310 కోట్లు రూపాయలు మంజూరుచేసి 101 శాతం సాధించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయానికి టర్మెలోన్స్ 646 కోట్లు మాత్రమే మంజూరు చేసి 40 శాతం సాధించామని తెలిపారు. పంటరుణాల కింద అక్టోబర్ 1 నుంచి 19 వరకు 824 కోట్లు అక్ష్యం కాగా 476 కోట్లు రుణాలు మంజూరు చేసి 58 శాతం సాధించామన్నారు. వివిధ వ్యాపారాల నిమిత్తం ముద్రా రుణాల కింద 7905 మంది లబ్ధిదారులకు 88.56 లక్షలు రుణ సహాయాన్ని ఇచ్చామని లక్ష్యాలు శత శాతం సాధించాలని తెలిపారు. పెట్టుబడి లేని సేంద్రియ వ్యవసా యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని బ్యాంకు తోడ్పాటు అందించా లన్నారు. లీడ్ బ్యాంకు మేనే9జర్ గురు9వయ్య మాట్లాడుతూ బ్యాంకర్లు శత శాతం రుణ మంజూరుకు సహకరిస్తారని, 3వ విడత రు9ణమేళాలో అత్యధికంగా యూనిట్లు గ్రౌండ్ చేస్తామని హామి ఇచ్చారు. నాబార్డ్ డిడిఎం మాట్లాడుతూ పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్‌లో ప్రాధాన్యత కు 6150.43 కోట్లు, వ్యవసాయా పంట రుణాలకు 3172.98 కోట్లు, వ్యవసాయ యంత్రీకరణకు 60.55. కోట్లు, పండ్ల తోటలకు 71.42 బంజరు భూముల అభివృద్ధికి 9.93 కోట్లు, పశు సంవర్ధకానికి 283.17 కోట్లు, కోళ్ళ ఫారాల అభివృద్ధికి 30.63.కోట్లు, గొర్రెలు, పందులు కొనుగోలుకు 22.34.కోట్లు,మత్స్య సంపదకు 10.27 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రుణాలుగా 483.86 కోట్లు, వాటర్ షెడ్స్‌కు 75.06కోట్లు, వ్యవసాయ మౌలిక వసతులకు 404.51 కోట్లు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు 701.54 కోట్లు, విద్యకు 74.58 కోట్లు, గృహనిర్మాణాలకు 604.75 కోట్లు, సాంప్రదాయ ఇంధన వనరులకు 15.50 కోట్లు క్రెడిట్ ప్రణాళికలో పొందుపర్చామని వివరించారు. సమావేశానికి ముందు నాబార్డ్ జిల్లా పొటెన్షియల్ లింకెడ్ క్రెడిట్ ప్లాన్ బులెటెన్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జె.సి'2జె.సీతారామారావు, ఆర్‌బిఐ ఎల:డిఓ ఫణిరాజ్, డిఆర్‌డిఎ పిడి కె.సుబ్బారావు, వ్యవసాయ, పశుపంవర్ధక శాఖ జెడిలు నర్శింహులు, లీలావతి బిసి సొసైటీ ఇడి నాగమణి ఇతర బ్యాంకుల కంట్రోలర్స్ అధికారులు పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షణకు నడుం బిగించుదాం



మాట్లాడుతున్న సీతారామ ఆంజనేయ ప్రసాద్

గొలుగొండ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హిందూధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ శ్రీచౌదురి సీతారామ ఆంజనేయ ప్రసాద్, ధర్మ పరిరక్షణలో భాగంగా గొలుగొండ మండలంలో శ్రీశ్రీశ్రీ దారమల్లేశ్వర స్వామి దేవాలయం, పరిసర గ్రామంలో ఉన్న వివిధ కళాకారులు, భజన మండలిలు, ధర్మసంరక్షణ సేవా విభాగాలు ఏర్పాటు నిమిత్తం పరిసర గ్రామ ప్రజలతో మమేకమై హిందూ ధర్మ పరి రక్షణ గురించి విస్తృత ప్రచారం కొరకు తీసుకోవాల్సిన చర్యల గురించి అందరికీ తెలియపర్చడం జరిగింది. అందులో భాగంగా పరిసర గ్రామంలో ఉన్న దేవాలయంలో ముఖ్యంగా స్వామివారి విగ్రహాలు ఏర్పాటు చేయడం గురించి ఆయా గ్రామ ప్రజల సహకారంతో త్వరితగతిన ఏర్పాటు చేయడం గురించి హెచ్‌డిపిటి, ప్రజల సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## రెండేళ్లు అవుతున్నా ప్రతిభా విద్యార్థినులకు అందని నగదు పురస్కారం

కొయ్యూరు : 2016-2017 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను ఇచ్చిన ప్రతిభా పురస్కార నగదు బహుమతి రెండేళ్లు అవుతున్నా ఇప్పటికి తమకు అందలేదని విద్యార్థినులు షణ్ముక మాధురి, బండారు జగన్‌సాయి వాపోయారు. గురువారం విద్యార్థినులు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో ఉన్నత ఆశయాలతో విద్యార్థినులకు ప్రతిభను వెలికితీసి వారికి ఆర్థికంగా నిలదొక్కుకోడానికి విద్యార్థినికి ఒక్కొక్కరికి రూ.20 వేలు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే విద్యాశాఖాధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న తమకు నగదు మా ఖాతాలకు జమ చేయలేదని వారు వాపోయారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి అందాల్సిన నగదు పురస్కారం అందించాలని కోరారు.

## సిబ్బంది సమ్మెతో మూతబడిన వెలుగు కార్యాలయం

రావికమతం : వెలుగు సిబ్బంది కమ్యూనిటీ కోఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్‌లను పర్మినెంట్ చేయాలన్న డిమాండ్లతో ఈనెల 5 నుంచి వెలుగు సిబ్బంది సమ్మెలో ఉండటంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మండల కేంద్రంలో వెలుగు కార్యాలయం పాక్షికంగా మూతబడింది. ఫలితంగా డ్వాక్రా గ్రూపులకు బ్యాంకు రుణాలు, చంద్రన్న బీమా, పసుపు కుంకుమ, పెళ్లి కానుక తదితర కార్యకలాపాలు నిలిచిపోయాయి.

## భీమిలి ప్రభుత్వ హాస్పటల్లో కాయకల్ప ప్రోగ్రాం



భీమునిపట్నం : భీమిలి ప్రభుత్వ హాస్పటల్లో కాయకల్ప ప్రోగ్రాంలో బాగంగా కె.కోటపాడు ప్రభుత్వ హాస్పటల్ సూపరెండెంట్ డాక్టర్ సరిత ,హెడ్ నర్స్ వై.రాణిలు హాస్పటల్ లో మౌలిక సదుపాయాలు ఎలా వున్నాయో పరిశిలించారు. అలాగే పేషెంట్స్ కి ట్రిట్మెంట్ ఎలా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్పటల్ లో పరిసరాలను పరిశుబ్రంగా వున్నాయో లేదో పరిశిలించారు.ఈ కార్యక్రమం లో భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాదికారి దిద్దే.సిద్దార్ధ కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సోమవారం మినహా బ్యాంకులకు 5 రోజులు సెలవులు

21న (శుక్రవారం) సమ్మెకు పిలుపునిచ్చింది. దీంతో రేపు బ్యాంకులు పనిచేయవు. ఇక డిసెంబరు 22 నాలుగో శనివారం, డిసెంబరు 23 ఆదివారం బ్యాంకులకు సెలవు దినాలు. డిసెంబరు 24 సోమవారం బ్యాంకులు పనిచేస్తాయి. ఆ తర్వాత 25న క్రిస్మస్ సందర్భంగా బ్యాంకులు పనిచేయవు. ఇక డిసెంబరు 26న యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యూఎఫ్‌బీయూ) సమ్మెకు పిలుపునిచ్చింది. దీంతో సోమవారం మినహా డిసెంబరు 21 నుంచి 26 వరకు బ్యాంకు కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి.

వరుస సెలవుల కారణంగా ఏటీఎంలలో నగదు కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. నేడు సమ్మె జరిగినా ఏటీఎంలు యథావిధిగా పనిచేస్తాయి. దీంతో శుక్రవారం నగదు సమస్య ఉండకపోవచ్చు. డిసెంబరు 26 వరకు మాత్రం నగదు కొరత ఏర్పడే అవకాశముంది. అన్ని స్థాయిల్లో వేతన సవరణ డిమాండ్‌తో బ్యాంకు యూనియన్లు రెండు రోజుల సమ్మెకు దిగాయి.

## ఏపీ హాట్‌స్పాట్‌గా టీసీఎల్ యూనిట్

వెలుపల టీసీఎల్ ఏర్పాటు చేస్తోన్న అతిపెద్ద మాన్యుఫాక్చరింగ్ యూనిట్లలో ఇది ఒకటి కావడం విశేషం. తిరుపతి యూనిట్ తొలి దశ కోసం టీసీఎల్ రూ.2 వేల కోట్లకుపైగా పెట్టుబడి పెడుతోంది.

టీసీఎల్ యూనిట్ తిరుపతిలో ఏర్పాటు చేస్తుండటం పట్ల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. టీసీఎల్ కోసం భూమి పూజ నిర్వహించాం. ఇది గేమ్ ఛేంజర్, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి సంస్థలకు ఏపీ హాట్‌స్పాట్‌గా మారుతోంది. తిరుపతి సమీపంలోని ఈ ప్రాంతానికి మరిన్ని ఎలక్ట్రానిక్స్ సంస్థలు రాబోతున్నాయి. ఇది సిలికాన్ సిటీగా మారుతుంది. దేశంలోనే ఇదో గొప్ప మైలురాయిగా నిలిచిపోనుందని లోకేశ్ ట్వీట్ చేశారు.

ఈ యూనిట్ ఏర్పాటు ద్వారా 8 వేల మందికి ఉద్యోగా అవకాశాలు లభిస్తాయని అంచనా. వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి ఉత్పత్తి ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ ఏటా 30 లక్షల టీవీలను తయారు చేస్తారు. ఇది కేవలం టీవీ అసెంబ్లింగ్ యూనిట్ మాత్రమే కాదు.. ఇక్కడ ప్యానెళ్లను, పూర్తి టీవీ యూనిట్లను తయారు చేస్తామని కంపెనీ తెలిపింది. కేవలం గ్లాస్ కటింగ్ మాత్రమే చైనాలో జరగనుండగా.. మిగతా పని మొత్తం తిరుపతి కేంద్రంలోనే జరగనుంది.

## అధికారంలోకి వచ్చిన 2 రోజుల్లోనే రుణమాఫీ చేశాం

సమయంలో రుణమాఫీ ప్రధాన అజెండాగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసింది. తమను గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన 10 రోజుల్లోనే రైతుల రుణాలు మాఫీ చేస్తామంటూ హామీ ఇచ్చింది. అన్నట్లుగానే అధికారంలోకి వచ్చిన మూడు హిందీ రాష్ట్రాల్లో రుణమాఫీ ప్రకటించింది. రుణమాఫీ అంశాన్ని ప్రస్తావిస్తూ సోమవారం నుంచి రాహుల్ కేంద్రప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. తమ లాగా ఇతర రాష్ట్రాల్లో భాజపా ప్రభుత్వం రైతుల రుణాలు మాఫీ చేయగలదా? అంటూ సవాల్ విసురుతున్నారు. దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసేంతవరకూ ప్రధాని మోదీని నిద్రపోనివ్వం అంటూ మంగళవారం మీడియా వేదికగా రాహుల్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

మోదీజీ మేలుకోండి..

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. 99 శాతం వస్తువులను 18 శాతం, అంతకన్నా తక్కువ శాతాల శ్లాబుల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ప్రధాని మోదీ ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన రాహుల్.. ఎట్టకేలకు మోదీని నిద్ర మత్తు నుంచి లేపగలిగాం అంటూ ఎద్దేవా చేశారు.

గబ్బర్ సింగ్ ట్యాక్స్‌పై గాఢ నిద్రలో ఉన్న మోదీజీని ఎట్టకేలకు లేపగలిగాం. అయినప్పటికీ ఇంకా కాస్త మగతలో ఉన్నట్లున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆలోచనలను గ్రాండ్ స్టుపిడ్ థాట్స్ అంటూ విమర్శించిన ఆయనే ఇప్పుడు వాటిని అమలు చేయాలనుకుంటున్నారు. అసలు చేయకపోవడం కంటే ఆలస్యంగానైనా చేయడం మంచిదే నరేంద్ర జీ..! అని రాహుల్ ట్వీట్ ద్వారా విమర్శించారు.

వస్తు సేవల పన్నును (జీఎస్టీ) అమల్లోకి తెచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ రాహుల్ పలుమార్లు దుయ్యబట్టారు. జీఎస్టీలో అధిక పన్ను రేట్లు ఉన్నాయని, 28శాతం శ్లాబును తీసేసి, 18శాతం వరకే ఉంచాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే ఆ సమయంలో కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టడంలో భాగంగా ఆ పార్టీ జీఎస్టీపై గ్రాండ్ స్టుపిడ్ థాట్స్‌ను ప్రచారం చేస్తోందని ప్రధాని మోదీ దుయ్యబట్టారు.

ఇదిలా ఉండగా.. ఇటీవల ముంబయిలో జరిగిన ఉత్తుంగ భారత్ సదస్సులో పాల్గొన్న మోదీ జీఎస్టీ గురించి ప్రస్తావించారు. 99 శాతం వస్తువులను 18 శాతం, అంతకన్నా తక్కువ శాతాల శ్లాబుల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని వెల్లడించారు. కేవలం విలాసవంతమైన వస్తువులనే గరిష్ఠ శ్లాబు అయిన 28%లో ఉంచనున్నట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో రాహుల్ పై విధంగా విమర్శలు చేశారు.

## ఎల్లో కుల మీడియా దాచింనత మాత్రాన నిజాలు దాగవు

అన్నారు. లోకేష్ సవాళ్లు వింటే అందరికీ నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. కమీషన్లకు కక్కుర్తి పడి బోగస్ కంపెనీలకు వందల కోట్ల విలువైన భూములు, రాయితీలిచ్చిన సంగతి ప్రజలు తెలుసన్నారు. ఎల్లో కుల మీడియా దాచిపెట్టినంత మాత్రాన నిజాలు ప్రజలకు తెలియకుండా ఉంటాయనుకుంటే పొరబాటేనని అన్నారు. నాలుగు రోజులు అమరావతి, మూడు రోజులు హైదరాబాద్ దాటి రాని నువ్వా మమ్మల్ని విమర్శించేది అంటూ నిలదీశారు. ఏపీ ప్రజల నుంచి బందిపోటుల్లా దోచుకున్న డబ్బును తెలంగాణ ఎన్నికల్లో వెదజల్లింది ఎవరో? తెలియనిది కాదన్నారు. అక్కడి ప్రజలు ఫుట్‌బాల్‌లా ఆడుకుంటే జైపూర్, భోపాల్ చుట్టూ తిరిగి రావడమేనా ప్రజాసేవ? అంటూ విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

## ప్రజలతో మమేకమై వారి సమస్యలు పరిష్కరిస్తా

బిడ్డను చూడటానికి, మాట్లాడటానికి, పాదయాత్రలో తాము భాగం కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.

## అసత్య ప్రచారం తగదు

విమర్శించారు. అత్యంత పారదర్శకంగా నిర్మిస్తున్న పోలవరానికి సీబీఐపీ అవార్డు వచ్చిందని మంత్రి తెలిపారు. ఒక్క రోజులో 16 వేల 368 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు వేసి రికార్డు సాధించామని అన్నారు. పోలవరంపై వైకాపా నేతలు చేస్తున్న అసత్య ప్రచారంపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.

డిసెంబరు 24వ తేదీన స్పిల్ వేపై మొదటి రేడియల్ గేట్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. జులై నాటికి గ్రావిటీ ద్వారా నీరు అందిస్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.3342 కోట్లు కేంద్రం చెల్లించాల్సి ఉందని తెలిపారు. ప్రాజెక్టులో సవరించిన అంచనాలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ ఆమోదించకపోవటం శోచనీయమని మంత్రి అన్నారు. కాఫర్ డ్యామ్ పనులు, స్పిల్ వే పనులు శరవేగంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. తెరాసతో కుమ్మక్కై ప్రాజెక్టులను అడ్డుకునేందుకు విపక్షనేత జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి ఆరోపించారు.

# సత్యదేవున్ని దర్శించిన ప్రముఖులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ శ్రీ రఘువీరారెడ్డి,మాజీ ముఖ్యమంత్రి నల్లారి.కిరణ్ కుమార్ రెడ్డి,కేంద్ర మాజీ మంత్రి ఎమ్.ఎమ్.పల్లంరాజు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో ఎమ్.జితేంద్ర,ఏసి ఈరంకి.జగన్నాధరావు,పిఆర్వో తులా.రాముడు, ఏఈవో ప్రసాద్,సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్,బలువు.సత్య శ్రీనివాస్ ఘన స్వాగతము పలికారు.వీరికి దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులు అందజేశారు.అనంతరం ఈవో ఎమ్.జితేంద్ర శ్రీ స్వామివారి ప్రసాదమును,జపికను అందజేశారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
ELECTRICAL - SECTION
'e' Procurement Short Tender Notice No:21/2018-19/EE(Elec), Dt:19-12-2018 (2nd call)
01. Number of Works : 1 No
02. Value of Works (ECV) : Rs.1.00 Lakhs
03. Down Loading Start Date : 19-12-2018 @ 08.00 PM
04. Down Loading End Date : 24-12-2018 @ 01.00 PM
05. Last date & Time for receipt of Bids : 24-12-2018 @ 01.30 PM
06. Date of opening Tenders : 24-12-2018 @ 02.00 PM
Note: Further details at http://www.apeprocurement.gov.in
O/o the EE (Electrical) Cell No.9848882588
Executive Engineer(Elec)

# ఎస్సీ, ఎస్టీ వర్గీయులు ఉచిత విద్యుత్‌ను సద్వినియోగించుకోవాలి

## రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



కంచరపాలెం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గీయులకు 125 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్‌ను ఎస్సీ, ఎస్టీ వర్గీయుల వారు సద్వినియోగపరచుకోవాలని రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ మరియు 37 వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు తెలిపారు. గురువారం ఉదయం జరిగిన గ్రామదర్శిని కార్యక్రమంలో దళిత గ్రామాలలో ఉన్న ప్రజలకు ఇంటింటికి వెళ్లి ఉచిత విద్యుత్ పథకాన్ని ఎలా వినియోగించు కోవాలో తెలియజేసారు. ఈ సంద ర్భంగా సంబంధిత దరఖాస్తులు సేకరించి ఏపీ ట్రాన్స్కో మురళీ నగర్ ఎలక్ట్రికల్ ఏఈకి ప్రజల తరుపున గంకల అప్పారావు దరఖాస్తులు అందజేశారు .రాష్ట్రములో ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గీయులు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలియజేసారు . ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎస్సీ, ఎస్టీ వర్గీయులు , మహిళలు ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలపై వచ్చే నెల జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం. జగ్గునాయుడు పిలుపు



విశాఖపట్నం: 2018 సెప్టెంబర్ 28న ఢిల్లీలో జరిగిన కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగుల, స్వతంత్ర పారిశ్రామిక ఫెడరేషన్ల జాతీయ సదస్సు 2019 జనవరి 8, 9 తేదీలలో రెండు రోజుల దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిందని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం. జగ్గునాయుడు పిలుపునిచ్చారు. ఈ పిలుపును నవంబర్ 30న విజయవాడలో జరిగిన కార్మిక, ఉద్యోగ సంఘాల రాష్ట్ర సదస్సు బలపరిచింది. సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, ఐఎఫ్‌టియు, టియుసిసి, ఎఐఎఫ్‌టియు, ఎఐయుటియుసి, ఎఐసిసిటియు, యుటియుసి, ఎల్‌పిఎఫ్, వైఎస్‌ఆర్‌టియు, సేవా మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, టీచర్ల ఫెడరేషన్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లోని యూనియన్లు, బ్యాంకు, ఇన్సూరెన్సు, పోస్టల్, బిఎస్‌ఎన్‌ఎల్, రక్షణ రంగాలలోని ఉద్యోగుల యూనియన్లు సదస్సులో పాల్గొన్నాయి. రాష్ట్రంలోని కార్మికులు, ఉద్యోగులంతా తమ ఉమ్మడి కోర్కెల పరిష్కారం కోసం, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కోరాయన్నారు. జగదాంబ వద్ద గల సిఐటియు కార్యాలయంలో అఖిలపక్షకార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్ల సమావేశం జరిగి కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో చచ్చిపోతే తప్ప బతికున్న వారికి ఎటువంటి హామీ లేదు.

బడా కార్పొరేట్ కంపెనీలు తప్ప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సామాన్య ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు కానరావడం లేదు. ఈ విధానాల ఫలితంగా నష్టాలు వచ్చిన బిఎస్‌ఎన్‌ఎల్, ప్రభుత్వ రంగంలోని బ్యాంకుఉద్యోగులకు వేతన సవరణ నిరాకరిస్తున్నది. ప్రభుత్వ విధానాల వలన పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. రూపాయి విలువ పడిపోతున్నది. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు పోరాటాలలోకి వస్తున్నారు. కార్మికులు, రైతులు కలిసి కట్టుగా జనవరి 8, 9 తేదీలలో సమ్మెను చేసి ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ప్రతిఘటించాలని కోరుతున్నాం.

ఈ సమావేశానికి సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అధ్యక్షత వహించారు. ఐఎన్‌టియుసి జిల్లా నాయకులు డా॥కె.ఎస్.మోహన్‌కుమార్, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, వైఎస్‌ఆర్‌టియుసి జిల్లా కార్యదర్శి వై.మస్తానప్ప, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కె.మల్లయ్య, హెచ్‌ఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.అప్పలరాజురెడ్డి, ఎఐసిటియు జిల్లా నాయకులు కె.శంకర్‌రావు, ఎఐటియుసి జనరల్ సెక్రటరీ బి.సిహెచ్.మసేన్, బిహెచ్‌ఇఎల్ యూనియన్ ప్రధానకార్యదర్శి జి.టి.పి.ప్రకాష్, బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎ.కృష్ణమోహన్, ఇన్సూరెన్స్ యూనియన్ నాయకులు ఎన్.రమణచలం, షిప్‌యార్డు యూనియన్ నాయకులు ఎం.వి.రమణమూర్తి, వర్కింగ్ ఉమెన్స్ నగర కన్వీనర్ పి.మణి, ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి కె.ఈశ్వరరావు, బి.నాగభూషన్, బ్యాంక్ యూనియన్ నాయకులు ఎ.యోగేష్ తదిరులు ప్రసంగించారు. సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ వందనసమర్పణ చేసారు.

# కిశోరి వికాసం శిక్షణ

విజయనగరం: కిశోరి వికాసం ఫేజ్-2లో భాగంగా ఈ నెల 21,22 తేదీల్లో జిల్లా స్థాయి ప్రాజక్ట్ రిసోర్స్ గ్రూప్ ట్రైనింగు కార్యక్రమం ననిర్వహిస్తున్నామని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.శాంతకుమారి తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికార కేంద్రం (మహిళా ప్రాంగణం)లో ఆ తేదీల్లో ఉదయం 10గంటలక నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు.

# సీనియర్ ప్రొఫెసర్‌గా డాక్టర్ ఎంవిఆర్ రాజు

## సైకాలజీలో మరిన్ని పరిశోధనలు చేస్తా

## ఘనంగా సత్కరించిన ప్రొఫెసర్లు, విద్యార్థులు



విశాఖపట్నం : ఆంధ్రాయూనివర్సీటీ సైకాలజీ విభాగం డైరెక్టర్ (అకడమిక్ డీన్) డాక్టర్ ఎంవిఆర్ రాజుకు పభుత్వం సీనియర్ ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల కావడంతో గురువారం ఎయు సైకాలజీ విభాగంలో రాజును అ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు, విద్యార్థులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో డాక్టర్ రామరాజు మాట్లాడుతూ ఇప్పటివరకు సైకాలజీకి సంబంధించి 13 పుస్తకాలు తాను విడుదల చేయడం జరిగిందన్నారు. దీనితో పాటు ప్రపంచవ్యాప్తంగా అనేక సదస్సులకు నాయకత్వం వహించడంతో పాటు సైకాలజీకి సంబంధించి అవసరమైన పరిశోధనలు చేయగలిగానన్నారు. అయితే పస్తుత తరుణంలో బారతదేశంలో మానసిక సమస్యల సంఖ్య కమేపి పెరుగుతూ వస్తూ వుందన్నారు. ఎంతో మంది అనేక రకాల సమస్యలతో సతమతం అవుతున్నారని వీటిని పరిష్కరించేందుకు సైకాలజిస్టులు మరిన్ని పరిశోధనలు చేయాల్సిన అవసరం వుందన్నారు. సైకాలజీ విభాగంలో ఐఐటి ముంబాయి, కాన్పూర్‌లతో పాటు ఎయుకు చెందిన తనకు సీనియర్ ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పించడం ఆనందంగా వుందన్నారు. భవిష్యత్‌లో మరింతగా తన సేవలు విద్యార్థులకు అందిస్తామన్నారు.

సైకాలజీ విభాగాధిపతి డాక్టర్ టి విఅనందరావు మాట్లాడుతూ రాజుకు పదోన్నతి కల్పించడం పట్ల తన సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది విద్యార్థులను సైకాలజిస్టులుగా తీర్చిదిద్దన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. విద్యార్థులంతా ఉన్నతావిద్యాభ్యాసం సాగించి దేశానికి పేరు పతిష్టలు తీసుకురావాలన్నారు. సైకాలజీ విభాగం విద్యార్థి , వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు సమన్వయకర్తగా వ్యవహారించిన ఈ కార్యకమంలో సైకాలజీ విభాగానికి చెందిన డాక్టర్ సునీత, సుబాషిణి, రాజ్యలక్ష్మి, విజయబాస్కర్, పవన్ అరుణశ్రీ , ఇతర స్కాలర్‌లు , సిబ్బంది రాజును ఘనంగా సత్కరించారు

# అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం వివిధ ప్రముఖులు దర్శించుకున్నారు స్వామివారిని టీటీడీ మాజీ చైర్మన్ శ్రీ కనుమూరి బాపిరాజు సతీసమేతంగా స్వామిని దర్శించు కోగా విజయవాడ శ్రీ కనకదుర్గ ఆలయ ఈ ఓ కోటేశ్వరమ్మ ఐ ఆర్ ఎస్ కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయం ప్రకారం ఆలయంలోనికి స్వాగతం పలుకగా అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో అర్చనలు జరిపారు అనంతరం కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు బేడామండపంలో వైదికులు వేద ఆశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

# సమస్యలను పరిశీలించి న్యాయం చేస్తా

- ఇందిరానగర్ కాలనీ, ఏకలవ్యనగర్, నరశింహనగర్, లెప్రసీ కాలనీ సందర్శన
- సమస్యలను వివరించిన పి.ఓ.డబ్ల్యు ప్రతినిధి లక్ష్మి, స్థానికులు
- నేత్రవైద్యశాల వద్దనున్న అన్న క్యాంటీన్ సందర్శన
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: సమస్యలను పరిశీలించి న్యాయం చేయనున్నట్లు జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా శ్రీకన్య థియేటర్ ప్రక్కనున్న ఇందిరానగర్ కాలనీని సందర్శించి కాలనీ వాసుల సమస్యలను గురువారం తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కోళాయిలు లేవని, వ్యక్తిగత ప్రజా మరుగుదొడ్లు లేవని విజ్ఞప్తి చేశారు. కాలనీ సమస్యలను పి.ఓ.డబ్లు ప్రతినిధి లక్ష్మి కమిషనర్‌కు వివరించారు. అనంతరం ఏకలవ్యనగర్, నరశింహనగర్, లెప్రసీ కాలనీలను సందర్శించి సమస్యలను పరిశీలించారు. తదు పరి కాలనీ వాసుల విజ్ఞప్తులను విన్నారు. న్యాయ పరమైన సమస్య లను పరిశీలించి న్యాయం చేస్తానని హామినిచ్చారు. పూర్తి వివరాలు, కోర్టు ఉత్తర్వులతో ప్రతిపాదనలు సమర్పించాలని కోరారు.

అనంతరం నేత్ర వైద్యశాల వద్దనున్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్ పరిసరాలలో మరింత శుభ్రత పాటించాలని నిర్వాహకులను కోరారు.

కార్యక్రమంలో యుసిడి ప్రాజెక్టు డైరక్టర్ డి.శ్రీనివాసన్, నాలుగవ జోనల్ కమిషనర్ యస్.రమణమూర్తి, ఆరవ జోనల్ కమిషనర్ సత్యనారాయణ, ఇఇలు నరశింగరావు, నరసింహారావు, ఏసిపి అమ్మాజీరావు, లింగేశ్వరరెడ్డి, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పట్నాయక్ తదితరులు పర్యటనలో పాల్గొన్నారు.

# పెథాయ్ తుపాను బాదితులకు నిత్యవసర సరుకులు పంపిణి



అచ్యుతాపురం :మండలంలో పూడిమడక గ్రామంలో పెథాయ్ తుపాను బాదితులకు యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గురువారం నిత్యవసర సరుకులు 50 కేజీల బియ్యం,కేజీ కందిపప్పు ,అరకేజీ పంచదార ,కేజీ బంగాళాదుంపలు పంపిణి చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ ,జడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనివాసరావు ,వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు ,మాజీ సర్పంచ్ మేరుగు కొండమ్మ బాపునాయుడు ,టిడిపి నాయుకులు పీలా తులసీరామ్ ,కూనిశెట్టి రమణ, మేరుగు వెంకటరావు ,పొన్నమళ్ల కొండబాబు ,ఉమ్మడి జగన్,అధికారులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# 65 లక్షల వ్యయంతో అబివృద్ధి పనులకు శంకుస్థాపన



కంచరపాలెం : జీవీఎంసీ 41 వ వార్డు కంచరపాలెం పరిది ఐ.టి.ఐ కూడలి , సూర్యనగర్ తదితర ప్రాంతాల్లో 47 .94 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిద అబివృద్ధి పనులకు ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు గురువారం సాయంత్రం శంకుస్థాపన చేసారు . ఈమేరకు ఐ.టి.ఐ కూడలి , సూర్యనగర్ వద్ద 47 .94 లక్షల వ్యయంతో 400 మీటర్ల మేర ప్రధాన కాల్వ రక్షణ గోడ నిర్మాణం, అధేవిధంగా 17 . 65 లక్షల వ్యయంతో శాంకురపేట , సుర్యనగర్ బి.సి. హాస్టల్ రహదారి నిర్మాణపనులు శంకుస్థాపన చేసిన ఆయన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుతేదారునికి సూచించారు

కార్యక్రమంలో జీవీఎంసీ ఈ .ఈ చిరంజీవి , ఎ.ఈ మణికుమార్ , టీడీపీ వార్డు అద్యక్షుడు పెంట కోట త్రినాధరావు , బీజేపీ వార్డు అద్యక్షుడు ఆళ్ల రమేష్ కుమార్ టీడీపీ వార్డు నాయకులు కార్తీక్ కుట్టా , పీలా వేంకటరమణ , కనకరాజు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గున్నారు .

# 22న శ్రీక్షేత్రమ్‌లో నృత్యోత్సవం

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో ఈ నెల 22వ తేదీ శనివారం సాయంత్రం విశాఖపట్నంకు చెందిన శ్రీసిద్ధేంద్ర యోగి కళానిలయం విద్యార్థులచే నృత్యోత్సవం ఏర్పాటుచేసామని దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సహస్రదీపాలకంరణ సేవ, ఊంజల్ సేవ కూడా ఉందని,భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో పొందుపరచారు.

## నెలాఖరులోగా ఆస్తిపన్ను, ఖాళీస్థలం పన్ను

# వడ్డీ లేకుండా చెల్లించండి

## జివిఎంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: జివియంసికి 2018-19 ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ సంవత్సరానికి చెల్లించవలసిన ఆస్తిపన్ను మరియు ఖాళీస్థలం పన్నులను వడ్డీ లేకుండా డిశంబరు 31 లోగా చెల్లించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు.

పన్ను చెల్లింపుదారులు మీసేవ కేంద్రాలు, జోనల్ కార్యాలయాల నందు, ఆన్‌లైన్ లేదా పురసేవా యాప్ ద్వారా చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని కోరారు.

కావున ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవలసినదిగా పేర్కొన్నారు. సకాలంలో పన్నులు చెల్లించండి, నగర అభివృద్ధికి సహకరించాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగులు ప్రతిభా ప్రపూర్ణులు

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యశిస్తున్న దివ్యాంగులు ప్రతిభాప్రపూర్ణులుగా నిలుస్తున్నారని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో నిర్వహించిన 59 వ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధస్సుతో విభిన్న అంశాలలో ప్రతిభ చూపడం జరుగుతోందన్నారు. దివ్యాంగులు సమాజానికి ఉపయుక్తంగా నిలవాలన్నారు. దేశం గర్వించే విధంగా ఎదగాలన్నారు. విద్యార్థులు గ్రూప్ పరీక్షలకు సిద్ధం కావడానికి అవసరమైన శిక్షణ అందిస్తామన్నారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు మాట్లాడుతూ వ్యత్యాసాలు తొలగించుకుని, సమానత్వం సాధించడం అవసరమన్నారు.

సమాన అవకాశాలు అందించడం ఎంతో అవసరమన్నారు. దివ్యాంగులకు విశ్వవిద్యాలయం అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోందన్నారు.

ఆచార్య టి.సుబ్బారాయుడు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు అందిస్తున్న విజయాలు తమకు ఆనందాన్నిస్తున్నాయన్నారు. ఆచార్య కె.వెంకటరావు మాట్లాడుతూ దివ్యాంగులు మెడల్స్ సాధించడం అభినందనీయమన్నారు. సమాజానికి ఉపయుక్తంగా నిలుస్తూ, మంచి ఉపాధి సాధించాలన్నారు. ఆచార్య టి.భైరాగి రెడ్డి తదితరులు ప్రసంగించారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.

# ఉచిత గ్యాస్ కనక్షన్లు

విజయనగరంజిల్లాలో గ్యాస్ కనక్షన్ లేని తెలుపు, అంత్యోదయ బిపిఎల్ కార్డుదారులకు ఉజ్వల పథకం ద్వారా ఉచితంగా వంటగ్యాస్ కనక్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు.

రేషన్ కార్డులో ఉన్న 18 సం..వయస్సు దాటిన అందరి సభ్యుల ఆధార్ కార్డ్, బ్యాంకు అకౌంటు పుస్తకం మొదటి పేజీల జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ తీసుకుని దగ్గరలోగల గ్యాస్ డీలర్ లేదా రేషన్ డీలర్ వద్దకు వెళ్ళి ఉచితంగా గ్రాస్ కనక్షన్లు పొందవచ్చని తెలిపారు.

# విజయభాను

సంపాదకీయం

## భారత్ అప్రమత్తంగా ఉండాలె

ప్రధాని నరేంద్ర మోదీ అధికారానికి వచ్చినప్పటి నుంచి గమనిస్తే- ఈ నాలుగున్నరేండ్ల కాలంలో దక్షిణాసియా దేశాలకు సంబంధించి, విదేశాంగ విధానంలో ఘోర వైఫల్యాలు ఎదురయ్యాయి. కానీ ఇటీవల మాల్దీవులు, శ్రీలంక దేశాల పరిణామాలు మాత్రం ఊరట కలిగిస్తున్నాయి. శ్రీలంకలో న్యాయస్థానం తీర్పు మూలంగా ప్రజాస్వామ్యానికి గండం తప్పింది. ప్రధా ని రణిల్ విక్రమసింఘే మళ్ళా ప్రధాని పదవి చేపట్టగలిగారు. సరిగ్గా ఇదే సమయంలో మాల్దీవులలో ప్రజాస్వామ్యబద్ధంగా విజయం సాధించిన దేశాధ్యక్షుడు మహమద్ సోలిహ్ తన తొలి విదేశీ పర్యటనలో భాగంగా భారత్ సందర్శించారు. మాల్దీవులను ఇటీవలివరకు నిరంకుశంగా పాలించిన యమీన్ భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ చైనాకు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణాన్ని అప్పగించాడు. దీంతో మాల్దీవుల వంటి చిన్నదేశం మూడు బిలియన్ డాలర్ల మేర చైనాకు బాకీ పడి అప్పుల్లో కూరుకుపోయింది. దేశం సంక్షోభంలో పడిపోయింది. సౌదీ అరేబియా తదితర దేశాల నుంచి అప్పులు తేవడానికి ప్రయత్నించింది. ఈ లోగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో యమీన్ పరాజయం పాలై భారత్‌కు అనుకూలంగా ఉండే సోలిహ్ విజయం సాధించారు. మొదటి పర్యటనగా భారత్ వచ్చిన సోలిహ్‌కు సౌహార్ద స్వాగతం లభించింది. భార త్ 1.4 బిలియన్ డాలర్ల ఆర్థిక తోడ్పాటు అందించడానికి సుముఖత వ్యక్తం చేసింది. హిందు మహా సముద్రంలో వాణిజ్య నౌకల సురక్షిత ప్రయాణానికి, భద్రతా కారణాల రీత్యా మాల్దీవులకు అత్యంత ప్రాధాన్యం ఉన్నది. మాల్దీవుల్లో ప్రజాస్వామ్యశక్తుల విజయం భారత్‌కు కలిసి వచ్చింది. సోలిహ్ భారత పర్యటన మూలంగా రెండు దేశాల మధ్య మైత్రి మరింత బలపడ్డది.

శ్రీలంక పరిణామాలు అక్కడ ప్రజాస్వామ్యవ్యవస్థ కుదుటపడుతున్నదని సూచిస్తున్నాయి. చైనా మద్దతు గల రాజపక్సే దేశాక్షుడిగా ఉన్నప్పుడు నిరంకుశ పాలన సాగింది. దీంతో ప్రతిపక్షాలు, అధికారంలోని ఆయన వ్యతిరేకులు ఏకమై ఆయనను గద్దె దింపారు. కానీ ఇటీవల దేశాధ్యక్షుడు సిరిసేన మైత్రిపాల రాజపక్సేతో కుమ్మక్కై ప్రధాని పదవి నుంచి రణిల్ విక్రమసింఘేను తొలిగించడంతో సంక్షోభం తలెత్తింది. సిరిసేన అతివేగంగా పావులు కదిపి విక్రమ సింఘే స్థానంలో రాజపక్సేను ప్రధానిగా నియమించారు. కానీ కుతంత్రాలన్నీ భగ్నం చేస్తూ పార్లమెంటులో విక్రమ సింఘే మెజార్టీ నిరూపించుకోగలిగారు. విక్రమ సింఘే పార్లమెంట్ రద్దును న్యాయస్థానంలో సవాలు చేశారు. న్యాయస్థానం పార్లమెంట్ రద్దు రాజ్యాంగం ప్రకారం చెల్లదని స్పష్టంచేసింది. దీంతో దేశాధ్యక్షుడు సిరిసేన దిగిరాక తప్పలేదు. పార్లమెంట్‌లో మెజారిటీ నిరూపించుకున్న విక్రమసింఘేను మళ్ళా ప్రధాని స్థానంలో కూచోపెట్టక తప్పలేదు. రాజపక్సే అధికారానికి వస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలిపోయేది. దేశవ్యాప్తంగా మళ్ళా ముఠాలు తలెత్తుతాయనే భయాందోళనలు ఏర్పడ్డాయి. కానీ పార్లమెంటరీ వ్యవస్థ, న్యాయవ్యవస్థ బలంగా ఉండటంతో సంక్షోభం కొద్దిరోజుల్లోనే సమసిపోయింది.

బంగ్లాదేశ్‌లో ఈ నెల చివరలో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధాని హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నది. కానీ అధికారపక్షం ప్రతిపక్షాలను తీవ్రంగా అణిచివేసినప్పటికీ ప్రజలు ఏ పార్టీని ఎన్నుకుంటారనేది చెప్పలేం. భారత్ అక్కడ ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ, తద్వారా చైనా ప్రభావాన్ని కట్టడి చేయాల్సింది. కానీ భారత్ అవామీ లీగ్ వైపే ఎక్కువగా మొగ్గుచూపుతున్నది. మిగతా పక్షాల్లో భారత వ్యతిరేకత పేరుకుపోయింది. ఎన్ని కల అనంతర పరిస్థితి ఎట్లా ఉంటుందో తెలువదు. నేపాల్ కూడా చైనా పెట్టుబడులను ఆహ్వానిస్తూ భారత వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నది. చైనా శ్రీలంకలోని హంబంతోట రేవుతో సహా భారత్ సమీప దేశాల్లో ఉధృతంగా వన్ బెల్ట్ అండ్ వన్ రోడ్ ప్రాజెక్టులు చేపడుతూ ఆయా దేశాలను అప్పుల పాలు చేస్తున్నది. పాకిస్థాన్‌లో 60 బిలియన్ డాలర్ల మేర నిర్మాణాలు చేపట్టి అప్పులు మిగిలించింది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో కూడా నిర్మాణాలు చేపట్టింది. మలేషియా చైనా ఉచ్చునుంచి బయటపడే మార్గాలు అన్వేషిస్తున్నది. మాల్దీవులు, శ్రీలంక దేశాల్లో భారత్ ప్రభా వం కన్నా అక్కడి ప్రజల చైతన్యం, వ్యవస్థ పటిష్టత వల్ల ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టింది. ఈ రెండు దేశాలు భౌగోళిక రాజకీయాల నేపథ్యంలో భారత్‌కు అత్యంత ప్రాధాన్యం కలవి. చైనా దక్షిణాసియా దేశాల్లో చేపడుతున్న వన్ బెల్ట్ అండ్ వన్ రోడ్ పేర చేపడుతున్న ప్రాజెక్టులు, వాటి పర్యవసానాల పట్ల భారత్ అప్రమత్తంగా ఉండాలె. దక్షిణాసియా దేశాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలు పాదుకునే విధంగా తోడ్పడటం ద్వారా నిరంకుశ శక్తులను కట్టడి చేయాలె.

## వార్డుకు ఒక ఆర్ఓ ప్లాంట్

### మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ



విజయనగరం : పురపాలక సంఘ పరిధిలో ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతీవార్డులో ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ తెలిపారు. ముందుగా పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు వార్డులలో ఆర్ఓ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. తరువాత మిగిలిన వార్డుల్లో కూడా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం ఇంజనీరింగ్ అధికారులతో కలసి ఆర్ఓ ప్లాంట్‌లను ఏర్పాటు చేయడానికి స్థలాలను పలు వార్డుల్లో పర్యటించి గుర్తించారు. ఈ సందర్భంగా ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు సూచనల మేరకు పట్టణంలో ప్రజలందరికీ సురక్షితమైన త్రాగునీటిని అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే మరో వన్ మెగావాట్స్ సోలార్ వ్యవస్థను పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పట్టణంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనుల సంక్రాంతిలోగా పూర్తిచేయడానికి చర్యలు తీస కున్నామన్నారు. పట్టణంలో ప్రతీవార్డుకు కోటిరూపాయల నిధులను కొత్తగా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో చేపట్టబోయే పనులను ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇ మత్స్యరాజు, డిఇ వంశీ, ఎఇ జీవన్, కౌన్సిలర్లు మైలపల్లి పైడిరాజు, కొర్నాన రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన



భీమునిపట్నం : చిట్టివలస డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీ.వి.ఎం.సి. హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు భీమిలి పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఎస్.ఐ.రాందాస్ ఫోర్ ఇ.సి గురించి అవగాహన కలిప్పించారు. హెల్మెట్ విదిగా దరించాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడప వద్దని, డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యపానం సేవించకుండా డ్రైవ్ చెయాలని, అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని అవగాహన కలిప్పించారు.

ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రదానోపాధ్యా యులు స్వామి, ఉపాధ్యా యులు ఎం.మురళీ కృష్ణ,. రాధా, సునీత రాజు ఎం,వి అప్పారావు పాల్గొన్నారు.

## పెథాయ్ తుపాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



అరకులోయ : అరకు ప్రాంతంలో పెథాయ్ తుపాన్ కి పంటనష్ట పోయిన రైతులకు,గుడిసెలు పోయిన పేద గిరిజనులకు తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని అరకులోయనియోజక వర్గ వై..ఎస్.ఆర్.సి.పి సమన్వయ కార్యకర్త శెట్టి.పాల్గుణ డిమాండ్ చేస్తున్నారు. ఆయన గురువారం నాడు అరకు లోయ మారుమూల ప్రాంతాలు సందర్శించిన సంధర్భంగా అరకులోయ నియోజక వర్గ ప్రాంతంలో పచని పచని పంటపొలాలు నీట మునిగాయి,పంట చేతికొచె సమయానికి వ్యవసాయ మీద ఆధారపడే కుటుంబంలో కన్నీటి మిగిల్చింది. వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్న రైతన్నలకు ప్రభుత్వం సహయం చెయ్యాలి ఒకొక్క కుటుంబానికి కనీసం 10.000 రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి. భాగ్యలక్ష్మి, మత్యలింగ0,కొండబాబు, చిన్న సత్యం,సురేష్ కుమార్, సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

## రిటైరైన అంగన్వాడీలకు ఏ రకమైన పింఛన్ ఇవ్వరా..?

*- ఐసిడిఎస్‌లో అన్ని స్థాయిల్లోనూ ఖాళీలు భర్తీ చేయరా..?*

*- అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా సమితి డిమాండ్*



సిడిపిఒ శ్రీకళకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : మరుగుదొడ్లు లేకుండానే, ప్యాన్లు, లైట్లు లేకున్నా సేవలందించిన అంగన్వాడీలను బలవంతపు రిటైర్‌మెంట్లు ఇచ్చి ఏ రకమైన పింఛన్ ఇవ్వకపోవడం దారుణమని అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.అప్పలరాజు ఆరోపించారు. గురువారం ఈవిషయమై జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌కు సిడిపిఒ ద్వారా పరిష్కారానికి లేఖను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిటైరైన తర్వాత వారి జీతంలో సగం జీతాన్ని పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఉద్యోగిగా గుర్తించకపోగా, ప్రభుత్వం వెబ్‌సైట్ వీరందర్ని ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడం వలన సామాజిక హక్కులు, పింఛన్ పొందలేకపోతున్నారన్నారు. మినీ అంగన్వాడీల బకాయి వేతనాలు ఇస్తూ వారికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఖాళీలు భర్తీ చేయకపోవడం వలన పని భారం, ఒత్తిడి పెరిగి అన్ని స్థాయిల్లోనూ అనారోగ్య పాలవుతున్నారన్నారు. ఎలక్షన్ లోపు నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. జిఒ నెంబరు 33ని సవరించి సీమంతాలు అంగన్వాడీ ద్వారానే నిర్వహించేలా చేస్తూ ఒక్కో ఈవెంట్‌కి రూ.4వేల పంచాయతీ నుండి వీరికే ఇప్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శులకి ఈ అప్పగించడం వలన జిల్లాలోని ఒక్క పంచాయతీలో కూడా అమలు కాలేదని అధికారులు గుర్తించారన్నారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కె.కృష్ణవేణి, ఎ.శోభారాణి, జి.ఆశాజ్యోతి, ఎన్.మణి, వరలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సమకవి సమయం

### మరువలేను

ఆమె చూపులో
అనురాగముంది
ఆమె చిఱునవ్వు
నన్ను బందీని చేసింది
ఆమెతో స్నేహం
నా అదృష్టం
కులమతాల కుళ్ళు
మమ్ములను విడదీసినా
కలసిన మనసులను
ఎవ్వరూ వేరు చేయలేరు
నన్ను విడిచిన చివర క్షణాన్ని
నే నెన్నటికీ మరువలేను.

...కవితా రచన
వైదా ఈశ్వరరావు
సెల్ నెం : 7674942843

తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని కోరుతూ

## వెలుగు సిబ్బంది ధర్నా



వెలుగు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కేబినెట్ మీటింగ్‌లో ఇందుకు సంబంధించిన నిర్ణయాలు కోరుతూ వెలుగు సిబ్బంది స్థానిక జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా నగర వైఎస్ఆర్ సీపీ నాయకులు హాజరై తమ మద్దతు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ అధ్యక్షుడు తైనాల విజయకుమార్, నగరాధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్, సమన్వయకర్తలు కెకె రాజు, నాగిరెడ్డి, అక్కరమాని విజయనిర్మల, పి.వి. రమణ మూర్తి, నాయకులు సనపల చంద్రమౌళి, కొయ్య ప్రసాదరెడ్డి, నగర అధ్యక్షురాలు గరికిన గౌరి, శ్రీదేవి వర్మ, మరియు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## పరవాడలో టీడీపీ నియోజకవర్గ సమావేశం

### ముఖ్య అతిథిగాఎమ్మెల్యే బండారు హాజరు



పరవాడ: పరవాడమండలము జెఎన్ అర్ ఎమ్ బసవతారక్ రామనగర్ లోగల మండపంలో గురువారము మండలపార్టిప్రెసిడెంట్ బొండాసన్నిదేముడు అద్యక్షతన తెలుగుదేశంపార్టి పెందుర్తినియోజకవర్గ సమన్వయకమిటి సమావేశముజరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్దానికఎమ్మెల్యేబండారు సత్యనారాయణ మూర్తి హజరైన్నారు. అనంతరముఅయనమాట్లడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయిడు ప్రవేశపెట్టీనసంక్షేమ పథకాలుఅన్ని తన మన భేధం లేకుండా ప్రజలుఅందరికీ అందేవిధంగా కృషిచేయాలని కార్యకర్తలుకుసూచించారు.రాష్ట్రఅభివృద్ది ఒక్కతెలుగుదేశముపార్టితోనే సాద్యపడుతుందని ఈసందర్భంగా అయన అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపిలు మాసవరపుఅప్పలనాయుడు, రెడ్డివరలక్ష్మి, పరవాడ జిల్లాప్రాధేశికసభ్యులు పైలజగన్నాదరావు,అటీవీశాఖడైరక్టర్ మాదంశెట్టి నీలబాబు, అర్ ఇసియస్ చైర్మన్ కోటానఅప్పారావు, తాజామాజాసర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు,కార్యకర్తలుఅదికసంఖ్యలో పోల్గోన్నారు.

## ఉత్తరాంధ్ర శెట్టి బలిజ యూత్ సంఘం మహాసభ వనభోజనానికి వేలాదిగా తరలి రండి



సబ్బవరం : ఈ నెల 23వతేదీన సబ్బవరం మండలంలో గొట్టివాడ గ్రామంలో దామోదర సంజీవయ్య లా యూనివర్శిటీ ఆనుకొని వున్న మామిడి తోటలో ఉత్తరాంధ్ర శెట్టి బలిజ యూత్ సంఘం ఆధ్వర్యంలో వన భోజన మహాసభ జరుగునని గురువారం ఆర్అండ్‌బి బంగ్లాలో విలేకర్లకు సంఘ నాయకుడు కండిపల్లి గురువుశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొని ఈ కార్యక్రమంను జయప్రదం చేయాలని కోరారు. అందరూ ఐక్యమత్యంగా కలిసి మన సమస్యల పరిష్కారం కొరకు పట్టుదలతో కృషి చేయవలసిని అవసరం ఆసన్నమైందని అన్నారు.

ఆర్థికంగా బల పడుటకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి నూకరాజు, వడిశల రమేష్, వడిశల అప్పారావు, త్రినాధ్, బత్తిన వెంకటరావు, పితాని రామచంద్రరావు, సంపంగి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ కు ఎంపికైన కైట్స్ విద్యార్థిని



అచ్యుతాపురం :స్థానిక కైట్స్ డిగ్రీ కళాశాలకు చెందిన లాలం లతాంజలి ప్రముఖ బహుళ జాతీయ సంస్థ ఇన్ఫోసిస్ కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆడారి అప్పలనాయుడు గురువారం తెలిపారు. ఈ సందర్బమంగా ఎంపికైన విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి ,జానియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆడారి సన్యాశినాయుడు డైరెక్టర్లు విల్లూరి ప్రసాద్ ,సరిసా నాగేశ్వరరావు అభినందించారు.

### ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో 21న హిందీ కవి సమ్మేళనం

విశాఖపట్నం : భారతదేశంలో ఖ్యాతి పొందిన కవి సమ్మేళనం కడుపు నిండ నవ్వించే నవ్వుల విందు అందించడానికి ఈ నెల 21న ఉడా చిల్డ్రన్ ఆరీనాలో హిందీ హాస్య కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు డిడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు శ్రీకాంత్, సర్వాన్ అన్నారు.

## వెండి చీరలో వైభవలక్ష్మి

**శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మార్గశిర మాసోత్సవాలు**



విశాఖపట్నం : కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో మార్గశిర మాస రెండవ లక్ష్మీవారం సంద ర్భంగా అమ్మవారికి వెండిచీరలో అలం కరించి విశేష పూజలు నిర్వ హించారు. అనం తరం మహిళలు సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం, కుంకుమ పూజలు చేసినట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ పూసర్ల సంజీవరావు తెలిపారు.

### గుప్పెడు బాదంతో క్రిస్మస్ ఆనందమయం

విశాఖపట్నం : గుప్పెడు బాదంతో ఈ క్రిస్మస్‌ను ఆనందమయం చేసుకోవాలని నటి ప్రియాంకా చోప్రా తల్లి మధు చోప్రా ఒక ప్రకటనలో అన్నారు. క్రిస్మస్ సందర్భంగా ఇచ్చుకునే బహుమతులు ఆరోగ్యకరంగా వుండేటట్లు చూసుకోవాలని పేర్కొన్నారు. బాదంపప్పు, ఓట్ మీల్స్, కుకీస్‌తో కూడిన బాక్సులను బహుమతిగా మీ స్నేహితులకు, బంధువులకు ఇవ్వాలని కోరారు. బాదంతో కూడిన తినుబండారాలు ఇవ్వడం ద్వారా క్రిస్మస్‌ను ఆనందమయంగా చేసుకోవచ్చున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

## భీమిలి నియోజకవర్గ స్టూడెంట్ యూనియన్ ఇన్‌ఛార్జిగా కొయ్య రామకృష్ణ



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ స్టూడెంట్ యూనియన్ ఇన్చార్జ్ గా కొయ్య రామకృష్ణ ను నియమించారు. ఈ ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు భీమిలి సమన్వయకర్త అక్రమాని.విజయనిర్మలకు మరియు భీమిలి టౌన్ అద్యక్షులు అక్రమాని వెంకట్రావు కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతరం భీమిలి పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు.వెంకట్ రెడ్డి,పట్టణ యూత్ అధ్యక్షులు భింగి.హరికిరణ్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభక్త.ప్రభాకర్ నాయుడులు కొయ్య రామక్రిష్ణకి అభినందనలు తెలిపారు.

## శిష్టకరణాలకు జగన్ భరోసా



కోటబొమ్మాలి : శిష్ట కరణాల సామాజిక వర్గాన్ని కేంద్ర వెనుక బడిన(ఓబీసీ)జాబితాలో చేర్చబడడంలో కృషి చేస్తానని వైస్సార్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రజా సంకల్ప యాత్ర లో భాగంగా గురువారం టెక్కలి నియోజకవర్గ పరిధిలోని కోటబొమ్మాలి రోడ్ పాదయాత్ర లో శిష్టకరణ రాష్ట్ర,జిల్లా, పట్టణ నాయకులు జగన్ ను కలసి వినతి పత్రం అందించారు. ఆర్థిక, విద్య,ఉద్యోగ,రాజకీయ, సామాజికంగా వెనుకబడిన తమ కులాన్ని 2009లో దివంగత మహానేత రాజశేఖర రెడ్డి బీసీ జాబితాలోకి మార్చారని గుర్తు చేస్తూ...ఓబీసీ జాబితాలో తమ సామజిక వర్గం లేకపోవడం తో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య,ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నామని జగన్ ముందు వారు వాపోయారు.. ఈమేరకు స్పందించిన జగన్ వైకాపా అధికారంలోకి వచ్చిన పక్షంలో తప్పక దీర్ఘకాలిక ఈ సమస్య పరిష్కారం అయ్యే లా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శిష్ట కరణ సంఘమ్ ప్రతినిధులు సదాశివుని కృష్ణ, డబ్బిరు భావాని శంకర్,పెదపెంకి శ్రీరాంకుమార్, రఘుపాత్రుని చిరంజీవి, ఆర్.ఆర్.మూర్తి, డి.రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ భాజాపా మీడియా కో కన్వీనర్‌గా దాట్ల శ్రీనివాస్‌వర్మ



విశాఖసిటీ : ఆంధ్రప్రదేశ్ భాజాపా మీడియా కో కన్వీనర్ ని ప్రకటించింది. విశాఖ పట్నం కు చెందిన దాట్ల శ్రీనివాస్ వర్మను రాష్ట్ర కో కన్వీనర్ గా భాజాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వామరాజు సత్యమూర్తి ఆదేశాలు జారీచేశారు జారీ చేసిన పత్రాన్ని కన్నా లక్ష్మీనారాయణ చేతులమీదుగా శ్రీనివాస్ వర్మ అందుకున్నారు.శ్రీనివాస్ వర్మ గత 27 సంవత్సరాలుగా పార్టీ కి పలు హోదాల్లో సేవలు అందించారు అంతేకాకుండా ఆయన ఆర్.యెస్.యెస్ మరియు విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాల నందుకూడా చురుకుగా పాల్గొనేవారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి కన్నా లక్ష్మీనారాయణ గారు నాకు అప్పచెప్పిన ఈ బాధ్యతలను సమర్ధవంతం గా నిర్వహిస్తానని తెలిపారు .నాకు ఈ బాధ్యత కోసం కృషి చేసిన రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీ విశ్వనాధారాజుకి . రాష్ట్ర ఉపాధ్యక్షుడు తురగా నాగభూషణంకి , రాష్ట్ర కన్వీనర్ ఊళ్ళూరి గంగాధరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వెనుకబడితే...వెనుకేనా?: బి.సి సింహగర్జన పేరిట మోసమా?

### వైయస్సార్ నేత మజ్జి శ్రీను





విజయనగరం : చంద్రబాబునాయుడు 2014ఎన్నికలకు ముందు వెనుకబడిన తరగతులకు పలు హామీలు ఇచ్చారని ఆయన అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీని అమలు చేయకుండా బి.సి.లను మోసగిస్తున్నారని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ కీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు(చినశ్రీను) విమర్శించారు.బి.సి.గర్జన సందర్భము గురు వారము స్థానిక కలక్టరు కార్యాలయం ఎదుట జరిగిన కార్య క్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు నాయుడు బి.సి.లకు సంవత్సరంనకు 10వేలు కోట్లు బడ్జెట్‌లో పెడతానని హామీఇచ్చి ఈ నాలుగేళ్లలో నాల్గవ వంతుకూడా ఖర్చు చేయలేదన్నారు.

బీసీ సంక్షేమ వసతిగృహాలలో విద్యార్ధులకు సరియైన సౌకర్యాలు కల్పించలేదనిశ్రీనివాసరావు అన్నారు. బీసిలలో కుల వృత్తులు వారికి ఆదరణ కార్యక్రమం ద్వారా వారిని అభివృద్ధి చేస్తామని చంద్రబాబు ప్రకటించి ఆదరణ -2లో మొక్కుబడిగా ఆదరణ పథకం అమలు చేస్తున్నారని శ్రీనివాసరావు మండిపడ్డారు.రజకులను ఎస్సీలలోను, మత్స్యకారులను ఎస్టీల లోను చేర్చుతామని ప్రకటించి నాలుగేళ్లు గడిచినా చంద్రబాబు నాయుడు దానిని పట్టించుకో లేదన్నారు.బీసి విద్యా ర్ధులు విద్యాభివృద్ధిని సాధించేటందుకు దివంగత ముఖ్యమంత్రి డా॥ వై.యస్.రాజశేఖరరెడ్డి ఫీజు రియంబర్స్‌మెంటు, ఉపకార వేతనము వంటి ప్రోత్సాహకాలు అందించివారిని విద్యావంతులుగా చేసారని శ్రీనివాసరావు పేర్కొంటు, చంద్రబాబునాయుడు పాలన తిరోగమన దిశగా వెళుతుందన్నారు.మరో 4నెలలో ఎన్నికలు జరుగుతున్నందున ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు మరోసారి బిసి గర్జనల పేరిట బిసిలను మోసగిస్తున్నారని శ్రీనివాసరావు తెలియజేస్తూ వచ్చే ఎన్నికలలో బిసిలు ఆయనకు బుద్ధి చెప్పాలన్నారు.2019 ఎన్నికలలో వైసిపి అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి బి.సి.ల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఆ సామాజిక వర్గం విద్యార్ధులను విద్యా వంతులుగా తీర్చి దిద్దుతారని శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు.గర్జన సభలోఆయనతో పాటు రాజాం ఎమ్మెల్యే కంబాళ జోగులు,ఎస్.కోట నియోజకవర్గం సమన్వయకర్త కడుబండి శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్రకార్యదర్శి నెక్కలి నాయుడుబాబు, మార్క్‌ఫెడ్ డైరెక్టరు కె.వి.సూర్య నారాయణరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి, అంబళ్ల శ్రీరాములునాయుడు,ఎమ్.ఎల్.ఎన్.రాజు, బమ్మిడి అప్పలస్వామి,ఆశపు వేణు, ముద్దాడ మధు, జమ్ము శ్రీను,బొద్దాన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలక్టరు కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

## మూడవ విడత మెగా గ్రౌండింగ్ మేళాలో పెద్ద ఎత్తున పాడి పశువుల పంపిణీ

### - మేళాకు ముఖ్య అతిధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి - జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కమార్



విశాఖపట్నం : ఈనెల 28న జరగనున్న మూడవ విడత మెగా గ్రౌండింగ్ మేళాను విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన డిసిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా గ్రౌండింగ్ మేళాకు ముఖ్య అతిధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతున్నారన్నారు. ఈ మేళాలో ప్రత్యేకంగా పాడి పశువులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 2016-17, 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి పలు బ్యాంకులలో పెండింగ్‌లో వున్న పాడి పశువుల యూనిట్ల మంజూరుకు సంబంధించిన చెక్కులను వెంటనే అందజేయాల్సిందిగా ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా పట్టణ గృహ నిర్మాణాలకు సంబంధించి నిర్దే శించిన లక్ష్యాల మేరకు రుణాలను మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో జెసి-2 డా.సిరి, శ్రీనివాసన్, శ్రీనాధ్ ప్రసాద్, గీతాదేవి, రమణ, శాస్త్రి, రామకృష్ణ, రామలింగరాజు, సిఇవో వర్మ, బ్యాంకర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 2019 జనవరి 15 దరఖాస్తులు గడువు

### ఇగ్నో సంచాలకుడు రాజారావు



విశాఖపట్నం: గ్రామీణ, గిరిజన, షెడ్యూల్డు, వెనుక బడిన కులాల విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం కృషి చేస్తుం దని ఇగ్నో ప్రాంతీయ సంచాల కుడు ఎస్.రాజారావు అన్నారు. ఇగ్నోలో ప్రవేశాల వివరాలు తెలుపుతూ స్థానిక ఇగ్నో కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 సం॥లో విశాఖ కేంద్రంగా ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించి విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే కోర్సులను ఫీజు రాయితీతో అందిస్తున్నామన్నారు. ప్రవేశ వివరాలు తెలుపుతూ వివిధ కోర్సులకు ప్రవేశపరీక్ష లేకుండా డిగ్ర పూర్తి చేసినవారు దరఖాస్తు చే సుకోవచ్చన్నారు. ప్రవేశ దరఖాస్తు 2019 జనవరి 15వతేదీ లోపు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 0891 2746293 ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెనని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ ధర్మారావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫీసర్ లక్ష్మీపతిరావు పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్‌లో క్రిస్మస్ సంబరాలు



విశాఖపట్నం : ఏపీఈపీడీసీఎల్‌లో ఉద్యోగులు గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. 'క్రిస్మస్ కరోల్స్' పేరిట జరిగిన ఈ వేడుకల్లో సిఎండి హెచ్.వై.దొర పాల్గొని కేక్ కట్ చేసి ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎండి హెచ్.వై.దొర మాట్లాడుతూ ప్రజల కోసం జీసస్ జీవితాన్ని త్యాగం చేశారన్నారు. జీసస్ అందించిన సందేశం మన అందరికి స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు గీతాలను ఆల పించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎఫ్ ఛైర్మన్ దుంపల ధర్మారావు, ఏపీఈపీ డీసీ ఎల్ బొడ్డు శేషుకుమార్, చంద్రశేఖర్, వి.విజయలలితపాల్గొన్నారు.

కో-ప్రొడ్యూసర్స్ కావలెను
త్వరలో మేము ప్రతిష్టాత్మకంగా నిర్మించబోవు మల్టీస్టార్ చిత్రానికి సహాయ నిర్మాతలు కావలెను
95532 45023
95819 91533

2019 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749,

# జగన్ అధికారంలోకి వస్తే ఆరోగ్యశ్రీ కి పూర్వవైభవం

### రాష్ట్ర వైద్య విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మెగా వైద్య శిబిరాలు

### దక్షిణంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన డా. శివభరత్ రెడ్డి



అల్లిపురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజారోగ్యానికే ప్రాధాన్యత ఉంటుందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్ రెడ్డి తెలియజేశారు. రాష్ట్ర వైద్య విభాగం ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం విశాఖ దక్షిణ నియోజకవర్గంలో 29వ వార్డు మహిళా అధ్యక్షురాలు తోట పద్మావతి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పీవీ రమణ మూర్తి నిర్వహణలో జననేత జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక మనోరమ థియేటర్ ఎదురుగా గల ఆవరణలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు శివభరత్ రెడ్డి మాట్లాడుతూ జననేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో బడుగు బలహీన వర్గాల వారికీ అన్ని వ్యాధులకూ కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు ఉచితంగా అందించే వారనీ, ఆరోగ్యశ్రీతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండేవారని, మారుమూల పల్లె గ్రామాలు సైతం 108 కూతలతో ప్రజలు ఆరోగ్యంపట్ల ధైర్యంగా ఉండేవారని, ఆ మహానేత మరణానంతరం ప్రజారోగ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం హయాంలో ప్రజల ఆరోగ్యంతో పాలకులు చెలగాటమాడుతున్నారని, ప్రజారోగ్యంపట్ల కనీస శ్రద్ధ కనబర్చడం లేదని విమర్శించారు. దక్షిణ నియోజకవర్గంలో మురికివాడల ప్రాంతాలు ఎక్కువగా ఉన్నందువలన ఈ నియోజకవర్గ సమన్వయకర్త పీవీ రమణ మూర్తి వృత్తి రీత్యా వైద్యుడు కావడంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పివీ రమణ మూర్తి మాట్లాడుతూ తాను గత మూడు దశాబ్దాలుగా విశాఖ ప్రజలకు వైద్య వృత్తిలో సుపరిచితుడనేనని, నిరుపేదలకు తమ కళా ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్య సేవలు ఎల్లవేళలా అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా దక్షిణ నియోజక వర్గంలో వాయు, జల, వాతావరణ కాలుష్యాలు అధికంగా ఉండడంతో ఇక్కడ ప్రజలు నిత్యం అనారోగ్యం పాలవుతున్నారని, వీరికి మెరుగైన వైద్యమందించడమే తమ లక్ష్యంగా సిబ్బందితో కలిసి సేవలందిస్తానని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో జననేత జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక రాజన్న ఆశయ సాధనలో భాగమైన ఆరోగ్యశ్రీకి పూర్వ వైభవాన్ని తీసుకురాగలమని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర వైద్య విభాగం ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేయించిన భారీ కేక్‌ను కట్ చేసి జగన్ జన్మదినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో కళా ఆసుపత్రి అధినేత డాక్టర్ పైడి కళావతి, రాష్ట్ర వైద్య విభాగం అధికార ప్రతినిధులు డాక్టర్ ఎస్ఎం బాషా, డాక్టర్ సి. గణేష్, రాష్ట్ర వైద్య విభాగం ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవీంద్రరెడ్డి, డా. గోపీరెడ్డి, డా. వై. అశోక్

విశాఖ పార్లమెంటరీ అధ్యక్షుడు తైనాల విజయకుమార్, పార్లమెంటరీ సమన్వయకర్త ఎంవివి సత్యనారా యణ, నగర అధ్యక్షుడు డా. విజయ్ ప్రసాద్ మళ్ల, మహిళాధ్యక్షురాలు గరికిన గౌరి, వార్డు అధ్యక్షురాలు పద్మావతి, నాగమణి, రాష్ట్ర అధికార ప్రతినిధులు జాన్ వెస్లే, కొయ్య ప్రసాద రెడ్డి, రవిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, వాణిజ్య. విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, పీతల వాసు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని దేవ లతో పాటు నియోజకవర్గంలోని అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# రోగులకు పరామర్శ



యానాం: కాకినాడలోని వివిధ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పుదుచ్చేరి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పరామర్శించారు. గురువారం మధ్యాహ్నం పుదుచ్చేరి నుండి యానాం వస్తున్న ఆయన కాకినాడలోని వివిధ ఆసుపత్రిలలో చికిత్స పొందుతున్నరోగుల వైద్య వివరాలను వైద్యలను అడిగి పరామర్శించారు. ప్రభుత్వ పరంగా ఆరోగ్యశ్రీలో వారు ఉచితంగా వైద్యం అందిస్తున్న విషయాలపైన వైద్యలతో చర్చించారు. రోగులు త్వరితగతిన కోలుకొనేలా కావలసిన వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. ఈయన వెంట వివిధ ప్రభుత్వ ఆసుపత్రిల ఎండిలు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



భీమునిపట్నం విశాఖ పార్లమెంటు . వై కా పా కన్వీనర్ ఎం.వి.వి సత్యనారాయణ ఆధ్వర్యంలో వెల్ఫేర్ సెంటర్ నందు పెట్టిన మెడికల్ క్యాంప్ లో పరీక్ష చేసి ఇచ్చిన స్లీప్ లు ప్రకారం లక్మీవారం భీ మిలి పట్టణ. వై కా పా నాయకులు పేషెంట్ లకు 150 కళ్లజోళ్లు అందచేశారు. మొదట కళ్ళజోడు ని సి.పి. ఐ. నాయకులు అల్లు బాబురావుకి అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు జీరు వెంకటరెడ్డి, బి. హరి కిరణ్ రెడ్డి, పందిరి విజయ్,కుంచపు. శివరామకృష్ణ, చింతగుంట శివ, తదితర నాయకులు పాల్గొన్నారు...

## కనకమహాలక్ష్మి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు



యలమంచిలి, యలమంచిలి ధర్మవరంలో వెలసిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలలో భాగంగా గురువారం అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరి దర్శింనం అమ్మవారి దర్శనం చేసుకునన్నారు. మార్గశిర మాసం నెలరోజులు అమ్మవారి గుడి వద్ద ప్రతీ రోజు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మార్గశిర గురువారం కావడంతో భక్తులు పోటెత్తి అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీవారు ప్రసాద వితరణ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొఠారు సాంబ, ఎం. సత్యనారాయణ, కొఠారు గోవిందు, కొఠారు శ్రీరాములు, నాయకులు పాల్గొన్నారు.

## కేబుల్ ఆపరేటర్ల మహాధర్నా ... జివిస్టీ తగ్గించాలని డిమాండ్ ...

చోడవరం : ట్రాయ్ కేబుల్ ఆపరేటర్లపై ప్రభుత్వం పెంచిన జివిస్టీ, పేఛానల్ల రుసుమును తగ్గించాల్సిందిగా డిమాండ్ చేస్తూ చోడవరం, పరిసర గ్రామాలకు చెందిన కేబుల్ ఆపరేటర్లు గురువారం కొత్తూరు జంక్షన్‌లో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.ఒ సంఘం జిల్లా కార్యదర్శి దొండా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త టారిఫ్‌తో కేబుల్ ఆపరేటర్లు, వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురి కావలసివస్తోందన్నారు. కొత్త టారిఫ్‌ను తక్షణం ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, 18 శాతానికి పెంచిన జివిస్టీని, పాత విధానం ప్రకారం 5 శాతానికి తగ్గించాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ధర్నాలో బేతి వెంకటరావు, బత్తుల వరహామూర్తి, చెన్నమ్మల వాసు, కూండ్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టిన రోజువేడుకలు



యానాం: ప్రజాపనుల శాఖ ఎఇ దార సుబ్బరాజు పుట్టినరోజు వేడుకలను ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం ప్రజాపనులశాఖ కార్యాలయంలో పిడబ్ల్యూడి ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ రాందాసు సమక్షంలో సుబ్బరాజుచే కేకును కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపి ఆయనకు కేకు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎఇలు, జెఇలు ఉద్యోగులు కాంట్రాక్టర్లు తదితర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే రాష్టానికి ప్రత్యేకహోదా

తాళ్లరేవు: రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని పిసిసి ప్రధాన కార్యదర్శి గంగాగౌతమ్ అన్నారు. సుంకరపాలెంలో పార్టీ ఎస్సీసెల్ చైర్మన్ కాశీ లక్ష్మణస్వామి స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రానికి రైల్వే జోన్, ప్రత్యేక హోదా వంటి అంశాలను పట్టించుకోకుండా ప్రజలకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అన్యాయం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర రాజకీయలలో పొత్తులపై అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. రానున్న రోజలలో ప్రత్యేక హోదాకొసం ఉద్యమిస్తామన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స ఎపొందుతున్న కాశీ లక్ష్మణ స్మామిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాధవవరపు శివన్‌నారాయణ, పి. నాగబాబు, ఎస్. సూర్యనారాయణ, పి. కొండబాబు, సిహెచ్ . సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చిర్రయానంలో కోతకు గురైన రహదారి

కాట్రేనికోన : కాట్రేనికోన మండలం గచ్చకాయలపోర సరిహద్దు ప్రాంతం పర్ర నుండి చిర్రయానం గ్రామం వరకు రహదారి కోతకు గురైంది. గతంనుంచీ వచ్చిన సముద్ర కెరటాల ఉద్రిక్తతకు పర్ర ప్రాంతం నుండి వచ్చిన నీరు నేరుగా రహదారికి తగలడంతో రహదారి తీవ్రంగా నష్టపోయింది. కాట్రేనికోన నుండి ప్రజలు ఎక్కువగా చిర్రయానం వద్ద సముద్ర తీరానికి వస్తుంటారు. కాట్రేనికోన నుంచే కాకుండా కోనసీమ మెత్తం ఈ బీచ్ ను ఇష్టపడతారు. అయితే ప్రజలు సముద్ర తీరానికి వెళ్ళాలంటే రహదారి గుంతలు పడి అధ్వానంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయమై ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోనసీమ ప్రజలు కోరుతున్నారు.

## కుక్కల స్వయం విహారం పట్టించుకోని అధికారులు

కొత్తపల్లి: కొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పానగంటి మాణిక్యం మహిళ అదే కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామానికి చెందిన తమ బంధువులు మృతిచెందారని తెలిసి గురువారం ఉదయం సుమారు పది గంటల సమయంలో చూసి వస్తుండగా కుక్కలు వెనుకనుండి మహిళపై దాడి చేశాయి మహిళను చికిత్స నిమిత్తం కొత్తపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కొత్తపల్లి మండలంలో ఒక్కొక్క గ్రామంలో సుమారు వందల సంఖ్యలో కుక్కలు ఉన్నప్పటికీ అధికారులు దీనిపై దృష్టి పెట్టకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వీధుల్లో తిరగాలంటే భయాందోళన చెందుతున్నామని పిల్లల్ని బయటికి పంపించాలన్న కష్టతరమవుతుందని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

## వాలిబాల్ విజేత మాడగడ

అరకులోయ: మండలంలో గల ఎన్.టి.అర్ మైదానంలో జరిగిన చివరి వాలిబాల్ ఆటలో మాడగడ గ్రామ జట్టు విజేతగా నిలబడింది రన్నర్‌గా కంద్రుమ్ గ్రామజట్టు వచింది. మొదటి విజేతకు బహుమతిగా 50.000 రూపాయలు, రెండవ విజేతకు 25.000 రూపాయలు అరకులోయ నియోజకవర్గం నుండి వై.ఎస్.అర్.సి.పి రాష్ట అధ్యక్షులు డా.కుంభ.రవిబాబు ఆద్వర్యంలో బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ టోర్నమెంట్ పూర్తిగా డా.కుంభ.రవిబాబు నిర్వహించడం చాల ఆనందకరం అని స్థానికులు ఆటగాళ్ల సంతోషం వ్యక్తం చేశారు.

## ఓట్లు తొలగింపునకు అనుమతులు

యానాం: యానాంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోను ఓటు హక్కు కలిగిఉన్న సుమారు 1600 మంది ఓటర్లపై కేంద్ర ఎన్నికల కమీషన్ డిప్యూటీ కమీషనర్ సందీప్ సక్సేనా ఆరాతీసి వాటిని తొలగించాలని ఆదేశించారు. దేశీయవ్యప్తంగా ఉన్న ఏడు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ప్రధాన ఎన్నికల అధికారులతొఎఓ ఆయన ఢిల్లీలోని ఎన్నికల కార్యాలయం నుంచి దృశ్య శ్రావణ సమీక్ష నిర్వహించారు. జాబితాలోని 1600 మందికి తాకీదులు జారీచేయగా వారిలో 970మంది యానాంలోనే ఉంటామని లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారని కొందరు యానాంలని జాబితానుంచి తొలగించుకుంటామని తెలిపారని పరిపాలనాధికారి దవులురి సుబ్రమణ్యేశ్వరరావు ఆంయనకు వివరించారు. నోటీసులు అందు కొని రానివారి ఓట్లను తొలగించాలని కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీచేసిందన్నారు.

## అన్నవరం దేవస్థానంకు రోటరీ క్లబ్ వారు వీల్ చైర్లు బహుకరణ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం దేవస్థానంకు వచ్చే వికలాంగుల భక్తుల సౌకర్యార్థం అన్నవరం రోటరీ క్లబ్ వారు 8 వీల్ చైర్లను బహుకరించారు.

ఈ సందర్భంగా దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారు వికలాంగుల భక్తుల కొరకు వీల్ చైర్లను బహుకరించడం చాలా సంతోషకరమైనదని తెలిపారు. అలాగే ముందు ముందు రోటరీ ద్వారా భక్తులకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర,ఏసి ఈరంకి.జగన్నాధరావు, పిఆర్వో తులా.రాముడు, ఆర్ఐ.భాస్కరరావు మరియు రోటరీ క్లబ్ అధ్యక్షుడు రవి మాష్టారు, సెక్రటరీ సరమర్ల.మధుబాబు, రోటరీ సభ్యులు లెక్చరర్ గంటసాల.వెంకట్, తాతయ్యదొర, రాయి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరిపురంలో రక్తదాన శిబిరం గోడ పత్రిక ఆవిష్కరణ



మల్కాపురం : శ్రీహరిపురం పిలకవానిపాలెంలో గల అమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో రక్తదాన శిబిరాన్ని సంజీవని బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి వినోద్ మధర్‌థెరిస్సా ట్రస్టు ప్రెసిడెంట్ శ్రీను ఆద్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరం తాలుక గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా రక్తదాన శిబిరాన్ని ఎర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో దాతలు పాల్గోనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధులు, ట్రస్టు సభ్యులు పాల్గోన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న సురేంద్ర

అనకాపల్లి: పట్టణంలో గాంధినగరం జీసస్ గ్రెస్ ప్రేయర్ హాలుచర్చ్‌లో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు గురువారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర పాల్గొని, కేక్ కట్‌చేసారు. అనంతరం పేదవారి అందరికి బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకున్న పండుగ అని ప్రభుత్వం కూడా క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని, క్రిస్మస్ కానుకలు అందజేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గోల్డ్ వాసు, సువర్న, రత్నం, గౌరీసు, శ్రావణిలక్ష్మి, ఫాతిమ, విజయ, మేరీ, షైనా, షైనీ, మున్ని, పలసరావు, జాన్, చినబాబు, పడతల శంకర్ పాల్గొన్నారు.

# చంద్రబాబుది బీసీలపై సవతి తల్లి ప్రేమ



అనకాపల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాధ్ విమర్శించారు. స్దానిక ఆర్డీవో కార్యాలయం వద్ద, బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వైఎస్‌ఆర్‌సిపి ఆద్వర్యంలో దర్నా జరిగింది. ఈసందర్బంగా దర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా చంద్రబాబునాయుడుకు బీసీలు గుర్తుకు రాలేదని విమర్శించారు. ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారని అన్నారు. దీనిపై శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయడం ఆయన కపటి ప్రేమకు నిదర్శనమని విమర్శింఛారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో బీసీ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రకటించారన్నారు. బీసీలకు అధికారంలోకి వచ్చిన వెంటనే తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదని ద్వజమెత్తారు. అలాగే, రాష్ట్రనాయకులు దంతులూరి దిలీప్ కుమార్, మాజీ ఎమ్మెల్యే , గొల్ల బాబూరావు, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, వీసం రామకృష్న, వరుదు కళ్యాణి, తదితరులు ప్రసంగిస్తూ బీసీల పట్ల తెలుగుదేశం ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. భవిష్యత్‌లో బీసీలకు న్యాయం జరగాలంటే, వైఎస్‌ఆర్‌సిపి మాత్రమే చేయగలదన్నారు. ముందుగా రింగ్‌రోడ్‌లో రూరల్ జిల్లా పార్టీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున నిరసన ప్రదర్సన చేపట్టారు. పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఆర్డీవో కార్యాలయ ఏఓ సత్యనారాయణకు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, కొణతాల మురళీ, యువజన విభాగం నాయకులు జాజుల రమేష్, కోటాన రాము, గైపూరి శ్రీను, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్‌పార్టీలోకి పరుచూరి చేరిక



అనకాపల్లి : రాహుల్ గాంధి పిలుపుమేరకు శుక్రవారం ఢిల్లీ, రాష్ట్ర నాయకుల మద్య కాంగ్రెస్‌పార్టీలో జాయిన్ అవుతున్నానని, ప్రముఖ పారిశ్రామిక వేత్త పరుచూరి భాస్కరరావు అన్నారు. స్దానిక విజయ రెసిడెన్సిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో మోడీ ప్రభుత్వం ప్రజల్ని నిరంకుశ పాలనతో ముప్పతిప్పలు పెడుతూ రాష్ట్రాన్ని అప్రతిష్టపాలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత దేశంలో మోడీ తన ఇష్టమొచ్చినట్లు ప్రజా వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడుతుండడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. మోడీని ఎదుర్కొని సత్తా ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధికే ఉందని, దేశంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే మరలా విభజన చట్టాలు హామీలని నెరవేర్చే ఘనత రాహుల్‌కే దక్కుతుందన్నారు. నాలుగున్నరేళ్లుగా బిజేపి ప్రభుత్వం ప్రజల్ని కౄరంగా హింసించిందని, నోట్ల రద్దు, జివిస్టీ రద్దు, డబ్బున్న నాయకులకే కొమ్ముకాస్తూ పేదవారిని మరీ పేదవారిగా తయారు చేయడంలో మోడీని మించిన నాయకుడు లేరన్నారు. మోడీ టీ వాల అని చెప్పుకుని అధికారంలోకి వచ్చి దేశ, రాష్ట్ర అభివృద్ధికి చేసిందేమి లేదని, ఆయన విదేశి ప్రయాణాలకే ఎక్కువ ఖర్చు అయ్యిందన్నారు. 1999 లో గంటా రాజకీయ రంగ ప్రవేశంతో తన వెంట ఉంటూ తన గెలుపుకుని, ఎనలేని కృషి చేసానని నిత్యము ప్రజలతో మమేకమై నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో సేవలందించానని, ప్రజలు అభిమానులు, కార్యకర్తలకు నిత్యము అందుబాటులో ఉండేందుకు అనకాపల్లిలో ఒక నూతన గృహ నిర్మాణాన్ని కూడా, నిర్మించడం జరిగిందన్నారు. ఏనాడు కూడా పదవులకు ఆశించి రాజకీయాలలోకి రాలేదన్నారు. రాహుల్ గాంధి పిలుపుమేరకు శుక్రవారం ఢిల్లీ, రాష్ట్ర నాయకులు మద్య కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతున్నానని ఆయన తెలిపారు. రాహుల్ గాంధి అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా రైల్వే జోన్ వస్తుందన్నారు. తొలి ఇండియాలో 16 రాష్ట్రాలు ఉంటే ఇప్పుడు 29 రాష్ట్రాలుగా విభజన చెందాయన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగేటప్పుడు మోడీకి ఓటు వేసి గెలిపించి ప్రజలు తప్పుచేసామనే అభిప్రాయానికి ప్రజలు తెలుసుకున్నారని, రానున్న ఎన్నికలలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. రాజకీయంగా నాకు ఏ పార్టీతో కాని, నాయకులతో గాని విభేదాలు లేవని, అభిమానులు ఒత్తిడి మేరకు కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నానని, రేపు జరగబోయే కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, మంత్రులు, పల్లంరాజు, ద్రోణంరాజు శ్రీనివాస్, కేరళా మాజీ ముఖ్యమంత్రి ఉమెన్‌చాంధి, ఐదు రాష్ట్రాల ఇన్‌చార్జ్‌లు స్టేట్ జనరల్ సెక్రటరీలో పలువురు రాష్ట్రనాయకులు పాల్గొంటారని బైపాస్ వద్ద నూతనంగా నిర్మించిన తన కార్యాలయంలో జరగబోవు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్, కడిమిశెట్టి రాంజీ, నియోజవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ అయ్యార్ గంగాధర్, బీసీసి కార్యదర్సి కత్తెర శ్రీధర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వెలుగుల బాబూరావు, పట్టణ అధ్యక్షులు భానుమూర్తి, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై పోరాడుతున్న జగన్‌ను గెలిపించుకుందాం

**- జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చీరలు పంపిణి**

**- మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సనపల రవీంద్ర భరత్**



పూర్ణమార్కెట్ : విశాఖ దక్షిణ నియోజకవర్గం లోని పాత నగరంలో వై.ఎస్. ఆర్ సీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలు వైయస్సార్ సీపీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర భరత్ మాట్లాడుతూ 46 వసంతాలు పూర్తి చేసుకుని 47వ వసంతం లో అడుగుపెట్టిన జగన్ అన్న కి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిపక్ష నాయకుడిగా పూర్తి బాధ్యత చేపట్టి ప్రజల సమస్యలు పైన నిరంతరం పోరాడుతు జన నాయకుడిగా పేరుపొందిన జగన్మోహన్ రెడ్డిని గెలుపించుకునే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 24 వార్డు అధ్యక్షుడు శంకబత్తుల సన్యాసిరావు, మహిళా అధ్యక్షురాలు గుంటా శేష రత్నం, కోడా జోగిరాజు తదితరులు పాల్గొన్నారు

# శిష్టకరణాలకు జగన్ భరోసా




కోటబొమ్మాలి : శిష్ట కరణాల సామాజిక వర్గాన్ని కేంద్ర వెనుకబడిన(ఓబీసీ)జాబితాలో చేర్చబడడంలో కృషి చేస్తానని వైస్సార్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రజా సంకల్ప యాత్ర లో భాగంగా గురువారం టెక్కలి నియోజకవర్గ పరిధిలోని కోటబొమ్మాలి రోడ్ పాదయాత్ర లో శిష్టకరణ రాష్ట్ర,జిల్లా, పట్టణ నాయకులు జగన్ ను కలసి వినతిపత్రం అందించారు. ఆర్థిక, విద్య,ఉద్యోగ,రాజకీయ, సామాజికం గా వెనుకబడిన తమ కులాన్ని 2009లో దివంగత మహానేత రాజశేఖర రెడ్డి బీసీ జాబితాలోకి మార్చారని గుర్తు చేస్తూ...ఓబీసీ జాబితాలో తమ సామజిక వర్గం లేకపోవడం తో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య,ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నామని జగన్ ముందు వారు వాపోయారు.. ఈమేరకు స్పందించిన జగన్ వైకాపా అధికారంలోకి వచ్చిన పక్షంలో తప్పక దీర్ఘకాలిక ఈ సమస్య పరిష్కారం అయ్యే లా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంఘమ్ ప్రతినిధులు సదాశివుని కృష్ణ, డబ్బిరు భావానిశంకర్,పెదపెంకి శ్రీరాంకుమార్, రఘుపాత్రుని చిరంజీవి,ఆర్.ఆర్.మూర్తి, డి.రఘు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా

# నాయుడు పాండ్రంకి నియామకం



విశాఖసిటీ : .భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా తన ప్రస్థానం ప్రారంభమైంది...భారతీయ జనతా పార్టీ 38 వార్డు ప్రధాన కార్యదర్శిగా, విశాఖపట్నం మీడియా సెల్ కన్వీనర్ గా వివిధ బాధ్యతలు నిర్వర్తించారు..భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గంలో నియమించడం చాలా సంతోషం వ్యక్తం చేసారు..భారతీయ జనతా పార్టీ 38 వార్డు ప్రధాన కార్యదర్శిగా, విశాఖపట్నం మీడియా సెల్ కన్వీనర్ గా వివిధ బాధ్యతలు నిర్వర్తించారు.. భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గంలో నియమించడం చాలా సంతోషం వ్యక్తం చేసారు..భారతీయ జనతా పార్టీ 38 వార్డు ప్రధాన కార్యదర్శిగా, విశాఖపట్నం మీడియా సెల్ కన్వీనర్ గా వివిధ బాధ్యతలు నిర్వర్తించారు..భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గంలో నియమించడం చాలా సంతోషం వ్యక్తం చేసారు..విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు గారికి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ గారికి విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు గారికి,రాష్ట్ర కార్యదర్శి కాశీవిశ్వనాథ రాజుగారికి,రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మినారాయణగారికి, యువమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు సురేంద్రమోహన్ గార్కి, రాష్ట్ర యువమోర్చ అధ్యక్షుడు రమేష్ నాయుడు గారికి,రాష్ట్ర యువమోర్చ కార్యదర్శి విశ్వతేజ గార్కి,యస్సి మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఖచ్చీ చక్రవర్తి గార్కి ధన్యవాదాలు తెలిపారు.

పార్టీ దశదిశలా వ్యాపింపచేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు..కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఖర్చుచేసిన నిధులు,నెరవేర్చిన హామీలు ప్రజలకు తెలియచేస్తానన్నారు..ప్రజల పక్షాన పోరాడతా నన్నారు.



### 13వ వార్డులో కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసం ఉత్సవాలు

ఉత్తరనియోజక వర్గంలో 13వ వార్డు సితమ్మపేట,మూడు గుళ్ళు, ఏరియాలో కృష్ణ యువజన సేవసంఘం ఆధ్వర్యంలో కనక అమ్మవారు మార్గశిర మాసం ఉత్సవాలు జరిగాయి.ఈ ఉత్సవాలుకు ముఖ్య అతిథిగా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె.రాజు మరియు 13వ వార్డు అధ్యక్షులు సారిపల్లి.గోవింద్, బి.ఈశ్వరరావు, ఎస్.రాజు, ఎస్.సురేష్, బి.రమణ,ఎమ్.గోవింద్,ఎన్.వెంకట్,ఎమ్.పాపారావు,బి.గోవింద్,బి.శ్రీను పాల్గొన్నారు.

# బి సి లకు అన్యాయం చేస్తే ఊరుకోం : కె కె రాజు



విశాఖపట్నం : గురువారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా బి.సి విభాగం ఆధ్వర్యంలో ఎల్.ఐ.సి దగ్గర ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుండి జి.వి.ఎం.సి ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వరకు జరిగిన నిరసన ర్యాలి (పాదయాత్ర)లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు .ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బి.సిల పై చూపిస్తున్న వివక్షతను బి.సిలకు చేస్తున్న అన్యాయానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.అలాగని వారికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని వారికి న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరనియోజకవర్గంలో గల సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9వ రోజుకు చేరిన జనసేన దీక్షలు



అనకాపల్లి: అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందనే నమ్మకం నానాటికి తగ్గిపోయేలా అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికే రెండు సార్లు రైతులతో కలసి ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించడమే కాకుండా పాదయాత్ర కూడా చేపట్టామన్నారు. ఈ రెండు పర్యాయాలు అనకాపల్లి ఆర్డీవో మాత్రం రైతులను కలవకుండా ముఖం చాటేయడం బాధాకర మన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ దశల వారీగా ఆందోళన ఉధ ృతం చేస్తామని సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, టి. వెంకుపాలెం రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సత్యదేవున్ని దర్శించిన దివ్య దర్శనం భక్తులు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని విజయనగరం జిల్లా జయమ్మవలస మండలం భక్తులు దివ్య దర్శనము నిమిత్తము శ్రీ స్వామివార్ని దర్శించారు.వీరికి ఆలయ అధికారులు దర్శన ఏరాట్లు చేసారు.వీరు శ్రీ స్వామివార్ని దర్శించిన అనంతరం దేవస్థానం అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదమును పంపిణీ చేసారు.

# భక్తి శ్రద్ధలతో హనుమత్ వ్రతం

**స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి**



విశాఖపట్నం: విశాఖ దక్షిణం, 25వ వార్డులో కొలువైన స్వయం భూ ఆంజనేయుడికి సింధూరాభిషేకాలు ఘనంగా జరిగాయి. ఇల్లరాజు ఆధ్వర్యలో హనుమత్ వత్రాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి తమలపాకులతో నిమ్మకాయలతో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునుంచే భక్తులు బారులు తీరి అభిషేకాలు, పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా భక్తకోటికి అన్నప్రసాదాన్ని అందచేశారు. వాసుపల్లి దానేష్, కొల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఆకర్షిస్తున్న సత్య హోం ప్రదర్శన తక్కువ ధరకే ప్యాకేజీ ఫర్నీచర్‌కు

కాకినాడ : ధనుర్మాసం,క్రిస్మస్,నూతన సంవత్సరం,సంక్రాంతి సంబరాలు ఆడబరంగా జరుపుకొనేందుకు వీలుగా ధనుర్మాసం ధమాకా ప్యాకేజీని సత్య హోం ఫర్నీచర్ 9వ వార్షికోత్సవ కానుకగా కాకినాడ ప్రజలకు అందించనుంది.కాకినాడ సినిమారోడ్డులోని వెంక టేశ్వర ఫంక్షన్ హాలులో మెగా ఎగ్జిబిషన్ కం సేల్ గత 15 రోజులుగా కొనసాగుతుంది.పండగ వరకు కొనసాగే ఈ ప్రదర్శన, అమ్మకాలలో సామాన్య మధ్యతరగతి ప్రజలకు అంఉబాటులో ఉండేలా సారెప్యాకేజీగా రూ.20వేలుకేమంచం,డ్రస్సింగ్ టేబుల్, ఐరన్‌సేఫ్, కుర్చీలు అందిస్తున్నారు. ఈ ఆఫర్ నచ్చడంతో ప్రజలు ప్యాకేజీ వైపే మొగ్గుచూపడంతో సత్యహోం ప్రదర్శన కిటకిటలాడుతుంది. ఫ్యాక్టరీ ధరలకు అందుబాటులో ఉండే విధంగా ఫర్నీచర్‌ను ప్రదర్శిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు హరిబాబు, సత్య తదితరులు తెలిపారు .స్లీప్‌వెల్, పెప్స్, నీలికమల్, వంటి బ్రాండ్ ఐటమ్స్‌తో సహా ఫర్నీచర్‌ను నూతన వధూవరులకు గృహప్రవేశం చేసే వారికి అన్నిరకాల ఫర్నీచర్ వసతులను అంద జేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సొంతంగా తయారీ పరిశ్రమ ఉండటంతో మార్కెట్లో పోటీపడుతూ బార్గేన్ రేటుతో ఫర్నీచర్‌ను సులభంగా అందించగలగడం తమ అదృష్టమని తెలిపారు.

# వేడెక్కుతున్న గ్రామీణ తపాలా సమ్మె



కాకినాడ: ప్రధాన తపాలా కార్యాలయం వద్ద జరుగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె మూడవ రోజుకు చేరింది. కమలేష్ చంద్ర కమిటీ సూచించిన అనుకూల సిపార్సులను వెంటనే అమలుచేసి వేతన బకాయిలు జనవరి 2016 నుండి చెల్లించాలని, ఎక్స్‌గ్రేషియా, రూ.150000లనుండి రూ.500000 లకు పెంచాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, దేశవ్యాప్తంగా 270000 లమంది జి.డి.యస్.లుగా పనిచేస్తున్నారని వీరూ అందరికి 8గంటలు పని కల్పించి తాత్కాలిక ఉద్యోగులుగా కాకుండా పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈ.యస్.ఐ, మరియూ పి.ఎఫ్ సౌకర్యం ,హెల్త్ ఇన్సూరెన్స్, సివిల్ సర్వెంట్స్ గా గుర్తించాలని నినాదాలు చేసినారు .ఈయొక్క సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి ఎ. ఐ. జి.డి.యస్.యూ రాష్ట్రా ఉపాధ్యక్షుడు ఎన్.సూర్య నారాయణరావు, ఆల్ ఇండియా పోస్టల్ యస్.సి.యస్. టి సంఘము రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.వి.వి.సత్య నారాయణ, ఎ.ఐ.జి.డి.యస్.యు కాకినాడ డివిజిన్ కార్యదర్శి యస్.వెంకటా చలం అధ్యక్షులు జి.వి.రామానుజయ్య, కోశాధికారి రామకృష్ణ, ఆల్ ఇండియా పోస్టల్ అండ్ ఆర్.యం.యస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్:తురగా సూర్యారావు, అధ్యక్షులు టి.గాలీబు, మరియు కాకినాడ జి.డి.యస్.జె.సి.ఎ నాయకులు,తపాలా జి.డి.యస్. సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా విజయానికి బూత్ కన్వీనర్లు కృషి చేయాలి

**అనకాపల్లి పార్లమెంటు బూత్ కమిటీ కన్వీనర్ ఆదిత్య**



నర్సీపట్నం: వైకాపా విజయానికి బూత్ కమిటీ కన్వీనర్లు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అనకాపల్లి పార్లమెంటు బూత్ కమిటీ కన్వీనర్ ఆదిత్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వేదిక ఫంక్షన్ హాల్ లో నర్సీపట్నం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఆధ్వర్యంలో నర్సీపట్నం నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి బూత్ కమిటీ కన్వీనర్ ఆదిత్య మాట్లాడారు. ఎన్నికలు దగ్గరవుతున్న నేపథ్యంలో బూత్ కమిటీ కన్వీనర్లు పార్టీ గెలుపు కోసం మరింత సమయం కేటాయించాలని కోరారు. ఎన్నికలు ప్రధానంగా బూత్ కమిటీల పైనే ఆధారపడి ఉంటాయన్నారు. ఒక దశలో వీరిపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని అన్నారు. స్థానికంగా ఉన్న సీనియర్ నాయకులతో సంయమనం పాటిస్తూ పార్టీ గెలుపు కోసం బూత్ కమిటీ కన్వీనర్లు కృషి చేయాలని కోరారు. నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త ఉమాశంకర్‌గణేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బూత్ కమిటీ కన్వీనర్లు బాధ్యత కీలకంగా ఉంటుందన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే బూత్ కమిటీ కన్వీనర్‌లకు పదవి అవకాశాలు కల్పించే అవకాశం ఉందని రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహనరెడ్డి ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నవరత్నాలు పథకాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ గెలుపు కృషి చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి నేతృత్వంలో పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, సీనియర్ నాయకులు యర్రాపాత్రుడు, మండల పార్టీ అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ, నర్సీపట్నం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2019 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



విశాఖపట్నం: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు యొక్క 2019 సంవత్సర క్యాలెండర్ గురువారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి. సృజన మరియు బ్యాంకు సిఇఓ డివిఎస్ వర్మలు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ / బ్యాంకు పర్సన్ ఇన్ ఛార్జి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాబోవు సంవత్సరంలో బ్యాంకును మరింత అభివృద్ధి పథంలో నడిపించి, బ్యాంకు ఖాతాదారులకు మరియు జిల్లా రైతాంగానికి విశేష సేవలు అందించాలని బ్యాంకు సిబ్బందికి సూచించారు.

# హామీల సాధనకై గర్జించిన బీసీలు

- బీసీలను కుట్రపూరితంగానే అణచివేస్తున్న చంద్రబాబు
- స్వప్రయోజనాల కోసం కోట్ల రూపాయల ప్రజాధనం వృధా
- ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై వైఎస్సార్ సీపీ నాయకుల భారీ ర్యాలీ



విశాఖ సిటీః తప్పుడు వాగ్దానాలతో, ప్రజలను ఊహాగానాలలో విహరింపజేసి ప్రజా ఓట్లతో అందలమెక్కిన తెలుగుదేశం ప్రభుత్వాధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర పాలనలో ఒక వర్గానికే కొమ్ము కాస్తూ బడుగు బలహీన వర్గాల వారిని నట్టేట ముంచుతున్నాడని విశాఖ నగర వైఎస్సార్సీపీ నాయకులు దుయ్యబట్టారు. టీడీపీ మోసపూరిత విధానాలపై, ఎన్నికల హామీల సాధనకోసం, బీసీ కులాల వెనుకబాటుతనంపై వైఎస్సార్ సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బీసీ విభాగం ఆధ్వర్యంలో విశాఖలో బీసీ గర్జన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎల్ఐసి అంబేద్కర్ కూడలి వద్ద ప్రారంభించిన ఈ ర్యాలీ జివిఎంసి ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద ముగిసింది. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రాన్ని సమర్పించారు.

అనంతరం నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ బీసీలను కుట్రపూరితంగానే అణచివేస్తున్న చంద్రబాబు నాయుడు అగ్రవర్ణాలకు లబ్ధిచేకూర్చే విధంగా పాలన సాగిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా స్వప్రయోజనాలకోసం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ అధ్యక్షుడు తైనాల విజయకుమార్, పార్లమెంటరీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, నగర సమన్వయకర్తలు కెకె రాజు (ఉత్తరం), తిప్పల నాగిరెడ్డి (గాజువాక), పివి రమణమూర్తి (దక్షిణం) అక్కరమాని విజయనిర్మల (భీమునిపట్నం), రాష్ట్ర అధికార ప్రతినిధులు సనపల చంద్రమౌళి, జాన్ వెస్లీ, కొయ్య ప్రసాదరెడ్డి, విశాఖ పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు పీలా వేంకట లక్ష్మి నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్‌గాంధీలతో పాటు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, జిల్లా, రాష్ట్ర ప్రతినిధులు అధిక సంఖ్యలో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## భక్తజనసందోహం మధ్య వైభవంగా మార్గశిరమాస 2వ వారం పూజ

- విశేష పూజలకు హాజరైన ప్రముఖులు
- విజయవాడ దేవస్థానం నుండి అమ్మవారి పట్టుచీర
- దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్‌జె మాధవి



బురుజుపేటః మార్గశిర మాసం అమ్మవారికి బహుప్రీతిపాత్రం కావడంతో నగరంలో వెలసిఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. 2వ వారం భక్తజన సందోహం మధ్య దేవి విగ్రహం కాంతివంతంగా మెరిసిపోతోంది. గురువారం అర్ధరాత్రి నుంచే వేదమంత్రములు, సుస్వర నాదస్వరములతో ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజలలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.జె. మాధవి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సతీమణి శారద తదితర ప్రముఖులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది సకల సౌకర్యాలు సమకూర్చారు. అదే విధంగా మధ్యాహ్నం భోజనానికి సుమారు 5000 మంది పైచిలుకు పాల్గొన్నారు. తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ చేయడం జరిగింది. విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో వస్త్రాల సమర్పణ జరిగింది. దేవస్థాన సిబ్బందిచే అమ్మవారికి ప్రత్యేక పూజ చేయించి ప్రసాదం అందజేశారు. సాయంత్రం చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ద్వారం వికెజి వారిచే భక్తి సంగీత కార్యక్రమం వీనులవిందుగావించింది. అనంతరం ఆర్ మీరాచే వీణా పంచకం ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం డిఎం & హెచ్ఓ వారిచే ప్రముఖ వైద్య సంస్థలచే ఉచిత వైద్య సేవలు అందించారు. వేపగుంట, గోపాలపట్నం, ఎన్ఎడి, కంచరపాలెం తదితర ప్రాంతాలనుండి భక్తుల సౌకర్యార్థం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడమైనది. ఇందుకు నివాస హెూటల్స్ అధినేత కిషోర్ మరియు మాణిక్ ధన సహాయమందించారు. నేటి ఉదయం 8 గంటల వరకు అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించనున్నట్లు మాధవి పేర్కొన్నారు.

## విశాఖలో సరికొత్త బజాజ్ ప్లాటిన 110 సీసీ ఆవిష్కరణ



విశాఖపట్నంః చిరకాలంగా వినియోగదారుల ఆదరాభిమానాలు పొందుతూ, అత్యధిక అమ్మకాలను నమోదు చేస్తున్న బజాజ్ ప్లాటిన శ్రేణిలో మరో వేరియంట్ సరికొత్త బజాజ్ ప్లాటిన 110 సీసీను గురువారం ఆవిష్కరించారు. భారత దేశపు నం. 1 ఆటో మొబైల్ డీలర్ వరుణ్ బజాజ్ వారి సిరిపురం షోరూంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరుణ్ బజాజ్ సీఈఓ ఆడారి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవంతమైన ప్లాటిన శ్రేణిలో సరికొత్త 110 సీసీ వేరియంట్‌ను మార్కెట్‌లో ప్రవేశపెట్టామని, ఇందులో యాంటీ స్కిడ్ బ్రేకింగ్ వ్యవస్థ, ట్యూబ్‌లెస్ టైర్లు వంటి సరికొత్త ఫీచర్‌ను ప్రవేశపెట్టామని, స్ప్రింగ్ ఆన్ సస్పెన్షన్, నైట్రాక్స్ గ్యాస్ నింపిన షాక్ అబ్జార్బర్స్‌లతో ఎటువంటి దారులలోనైనా కుదుపులు లేని ఆహ్లాదకరమైన ప్రయాణం అనుభూతిని పొందుతారని తెలిపారు. కొత్త ప్లాటిన 110 సీసీ మోడల్ ఎబోని బ్లాక్, కాక్‌టైల్ వైన్‌రెడ్ రంగుల్లో లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

## జనతా చైతన్య సభను విజయవంతం చేయండి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్



విశాఖపట్నంః ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుంటూరులో నిర్వహించనున్న జనతా చైతన్య సభను విజయవంతం చేయాలని ఆదేశించినట్లు విశాఖ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ తెలిపారు. గురువారం భారతీయ జనతా పార్టీ పదాధికారుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ కార్యక్రమం నగర అధ్యక్షుడు వీ నాగేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ జనవరి 6వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుంటూరులో జనతా చైతన్య సభకు విచ్చేయనున్నారని తెలియజేసారు. అందుకు ప్రజా చైతన్య సభ విజయవంతం చేయడం కొరకు డివిజన్ ప్రెసిడెంట్ పై స్థాయి అందరు డిసెంబర్ 22వ తేదీన విజయనగరం జిల్లాలో జరిగే సమావేశంలో పాల్గొనాలని కోరారు. భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేయనున్నారు అని తెలియచేసారు. అలాగే రఫెల్ ఒప్పందంలో ఎటువంటి ఆర్థికపరమైన అవకతవకలు జరగలేదు అని, నియమ నిబంధనలు కేంద్ర ప్రభుత్వం పాటించింది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు వీ నాగేంద్ర మాట్లాడుతూ 22వ తేదీన రామ్ మాధవ్ విచ్చేయనున్న సందర్భంగా కార్యకర్తలు కార్యక్రమానికి హాజరు కావాలి అని కోరారు. అలాగే జనవరి 6వ తేదీన జరగనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు కార్యకర్తలు ఏ విధంగా చేరుకోవాలి అని దిశానిర్దేశించారు. ఇటీవల కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ రాజకీయ లబ్ది కొరకు దేశ ప్రతిష్టకు దెబ్బతీశారు అని అందుకు వారి పార్లమెంట్ సభ్యత్వాన్ని తొలగించాలని కోరుతూ రాష్ట్రపతికి రాసిన లేఖను విశాఖ ఎంఆర్‌ఓకు అందించాము అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాశి విశ్వనాధ్ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, బుద్ధా లక్ష్మి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, నరేంద్ర ప్రకాష్ గారు, పి.వి. నారాయణ రావు, బుద్ధా లక్ష్మి నారాయణ, నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్, రవీంద్ర రెడ్డి, కేశవ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

ANNAMALAI UNIVERSITY
Directorate of Distance Education
COURSES OFFERED
B.A., B.Com, BBA, BCA, B.Sc, M.A., M.Com, M.Sc, B.Lisc., M.Lisc.,
PG - MBA, MCA, Diploma, PG.Diploma,
Computer Science and IT Courses,
Industrial Safety, Lateral entry programs
UG & PG Discontinue Students
Direct Eligible Final Year
9603485698, 6281490615

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## జగనన్నతో కలిసి అడుగులో అడుగేస్తూ...





జననేత జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు సుదీర్ఘకాలంగా, నిర్విరామంగా కొనసాగిస్తున్న ప్రజాసంకల్ప యాత్ర ఆంధ్ర రాష్ట్ర ముఖద్వారమైన శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఈ పాదయాత్రలో జగనన్నకు తోడుగా అడుగులో అడుగేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు చొక్కాకుల వెంకటరావు, ఎస్.కోట మాజీ సమన్వయకర్త బోకం శ్రీనివాస్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com